Crime Mirror QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
29-3-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 128

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## కేంద్ర ఉద్యోగులకు శుభవార్త

డీఏ 2% పెంపు పెన్షనర్లకు డీఆర్ కూడా.. కేంద్ర క్యాబినెట్ నిర్ణయం

ఖరీఫ్‌లో ఫాస్ఫేట్, పొటాష్ ఎరువులపై రూ.37,216 కోట్ల సబ్సిడీ

నాన్-సెమీకండక్టర్ పరికరాల కోసం 22,919 కోట్లతో పీఎల్ఐ స్కీం

## అర్హులందరికీ కార్డులు..సన్నబియ్యం

మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడి

మిగతా 2లో





## కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల్లో అశాంతి

అబద్ధాలతో పాలన సాగిస్తున్న రేవంత్ సర్కార్

పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే చెల్లించాలని : ఎమ్మెల్సీ కవిత

మిగతా 2లో



## అమీన్‌పూర్‌లో దారుణం

పిల్లలను చంపి తల్లి ఆత్మహత్యాయత్నం కేసులో ట్విస్ట్

బీరంగూడలోని రాఘవేంద్ర కాలనీలో దారుణం

మొదటి భార్య చనిపోవడంతో... లావణ్యను రెండో పెళ్లి

భార్యను మాత్రమే ఆస్పత్రికి తీసుకెళ్లడం వెనుక కుట్ర ఏంటి..?

చెన్నయ్య అలా ఎందుకు చేశాడు..?

2లో

## సెంట్రల్ వర్సిటీ భూముల అమ్మకం అవివేకం

ఇది ప్రకృతి విధ్వంసకర చర్య మాత్రమే

ట్విట్టర్ వేదికగా కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్(క్రైమ్ మిర్రర్): తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ అవివేకపూరిత నిర్ణయం వల్ల హైదరాబాద్

# మయన్మార్, బ్యాంకాక్‌లో విలయం..

## భారీ భూకంపం 144 మంది దుర్మరణం

## మయన్మార్, బ్యాంకాక్‌లను వణికించిన భూకంపం

రిక్టర్ స్కేల్‌పై 7.7, 6.8 తీవ్రతతో వరుస ప్రకంపనలు

కుప్పకూలిన పలు భవనాలు.. పరుగులు తీసిన ప్రజలు

మృతుల సంఖ్య వేలల్లో ఉండవచ్చునని సమాచారం

రెండు దేశాల్లో అత్యవసర స్థితి ప్రకటించిన ప్రభుత్వాలు

సుమారు 150 మంది పౌరుల దుర్మరణం..730 మందికి పైగా గాయాలు



మయన్మార్, థాయిలాండ్ దేశాలు శుక్రవారం భారీ భూకంపం తాకిడికి విలవిలలాడాయి. రిక్టర్ స్కేల్‌పై భూకంపం తీవ్రత 7.7గా నమోదైంది. భూకంపం ధాటికి మయన్మార్‌లో 144 మంది మరణించారని, 300 మందికిపైగా గాయపడ్డారని తెలుస్తోంది. అయితే సహాయక చర్యల్లో భాగంగా శిథిలాలను తొలగిస్తున్నారు. దీంతో మరికొందరు వాటికింద ఉండే అనుమానం ఉందని భావిస్తున్నారు.

మిగతా 2లో

న్యూఢిల్లీ(క్రైమ్ మిర్రర్): భారీ భవనాలు నేలమట్టం కాగా, శిథిలాల కింద వందలాది మంది చిక్కుకున్నట్లు వార్తా కథనాలు వెలువడతున్నాయి. జనం వీధుల్లో, రోడ్లపైనే బిక్కుబిక్కుమంటూ గడుపున్నారు. థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్‌లో నిర్మాణంలో ఉన్న ఒక ఎత్తైన భవనం కుప్పకూలినప్పుడు కనీసం ముగ్గురు వ్యక్తులు దుర్మరణం చెందగా, 90 మంది శిథిలాల కింద చిక్కుకున్నట్లు ఆ దేశ ప్రభుత్వం ప్రకటించింది. సహాయక సిబ్బంది ఇప్పటి వరకు ఏడుగురిని కాపాడారు. మయన్మార్‌లోనే నిమిషాల వ్యవధిలో ఆరు భూకంపాలు సంభవించాయి. ఈ భూకంపం ప్రభావంతో భారత్, చైనా, వియత్నాం, బంగ్లాదేశ్‌లలో కూడా భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి.

## తెలంగాణ, ఏపీలో అసెంబ్లీ సీట్లు ఎందుకు పెంచరు?

జనాభా ఆధారంగా డీలిమిటేషన్ వద్దు

ఆ విధానంతో దక్షిణాది రాష్ట్రాలకు తీరని నష్టం

సీట్ల సంఖ్య పెంచకుండానే పునర్విభజన చేయాలి

కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర శాసనసభ విజ్ఞప్తి

అప్పుడు దక్షిణాది ప్రమేయం లేకుండా కేంద్రంలో ప్రభుత్వం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం

హైదరాబాద్: జనాభా లెక్కల ఆధారంగా పార్లమెంటు స్థానాల పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని

- మిగతా 2వ పేజీలో



## భారతదేశం ధర్మశాల కాదు

విధ్వంసం సృష్టించడానికి వస్తే కఠినంగా వ్యవహరిస్తాం

లోక్‌సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టీకరణ


ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు-2025కి ఆమోదం

- మిగతా 2వ పేజీలో

## భవిష్యత్తు అంతా భారతీయులదే

ఐఐటీ మద్రాస్‌లో ఆలిండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు

అమరావతి, మార్చి28(ఆర్ఎన్ఎ): భవిష్యత్ అంతా భారతీయులదే అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఐఐటీ మద్రాస్‌లో ఆలిండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్‌లో సీఎం మాట్లాడుతూ.. ఐఐటీ మద్రాస్ అనేక అంశాల్లో దేశంలోనే నెంబర్‌వన్ అని అన్నారు. ఐఐటీ మద్రాస్ ఆన్‌లైన్ కోర్సులు అందిస్తోందని..



- మిగతా 2వ పేజీలో




# సెంట్రల్ వర్సిటీ భూముల అమ్మకం అవివేకం



నగరం ఒక పెద్ద హరిత ప్రాంతాన్ని కోల్పోనుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ రాష్ట్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా విమర్శిస్తూ ట్విట్టర్ వేదికగా కీలక వ్యాఖ్య చేశారు. కంచే-గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని అమ్మాలని ప్రభుత్వం నిర్ణయించడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. అంతేకాదు, అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఒక ప్రకటనపై కూడా ఆయన స్పందించారు. నిన్న అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి, ఆ భూమిలో ఎటువంటి జంతువులు లేవని తప్పుగా పేర్కొన్నారు. అయితే, విద్యార్థులు, అధ్యాపకుల సమాచారాన్ని ప్రకారం, హైదరాబాద్ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో 700కు పైగా పుష్ప వృక్ష జాతులు, 10 రకాల సస్తన ప్రాణులు, 15 రకాల సరీసృపాలు , 200కి పైగా పక్షి జాతులు నివసిస్తున్నాయి. అంతేకాదు, అక్కడి శిలా నిర్మాణాలు ఏకంగా బిలియన్ సంవత్సరాల చరిత్ర కలిగి ఉన్నాయని వివరించారు. ఈ నిర్ణయాన్ని కెటిఆర్ తీవ్రంగా తప్పుబడుతూ, ఇది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఓ విపరీతమైన నిర్ణయం. ఒక వైపు ప్రకృతి రక్షణ అంటూ మాట్లాడుతూ, మరోవైపు ప్రకృతి నాశనానికి పాల్పడటం ఆశ్చర్యకరం. ఈ భూమిని వాణిజ్య కేంద్రంగా మార్చేందుకు, భారీ భవనాలు, షాపింగ్ మాల్స్ నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇది నగర భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చే చర్య అని మండిపడ్డారు. ఈ నేపథ్యంలోఈ అవివేకపు విధానాన్ని వెంటనే విరమించుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను!అంటూ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# అమీన్‌పూర్‌లో దారుణం

(మొదటి పేజీ తరువాయి)

**క్రైమ్ మిర్రర్, ఇన్వెస్టిగేషన్ బ్యూరో :** హైదరాబాద్ శివారులోని అమీన్‌పూర్‌లో ముగ్గురు పిల్లలకు విషమిచ్చి తల్లి ఆత్మహత్యాయత్నం చేసుకున్న కేసు మిస్టరీగా మారింది. ఈ కేసులో ఎన్నో అనుమానాలు ఉన్నాయి. పిల్లలకు విషమిచ్చి తల్లి ఆత్మహత్యాయత్నం చేయాలనుకుందా...? లేక ఇందులో ఇంకేమన్నా ఉందా..? అన్న డౌట్స్ వస్తున్నాయి. బీరంగూడలోని రాఘవేంద్ర కాలనీలో ఈ దారుణం జరిగింది. వాటర్ ట్యాంకర్ డ్రైవర్‌గా పనిచేస్తున్న చెన్నయ్య రాఘవేంద్రకాలనీ రోడ్‌నెంబర్-2లోని ఒక ఇండిపెండెంట్ హౌస్‌లో అద్దెకు ఉంటున్నారు. ఆయనకు భార్య లావణ్య, ముగ్గురు పిల్లలు 12ఏళ్ల కృష్ణ, 10ఏళ్ల మధుప్రియ, ఎనిమిదేళ్ల గౌతమ్ ఉన్నారు. మొదటి భార్య చనిపోవడంతో... లావణ్యను రెండో పెళ్లి చేసుకున్నాడు చెన్నయ్య. గురువారం రాత్రి 8గంటలకు చెన్నయ్యకు వాటర్ కావాలని ఆర్డర్ రావడంతో ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఎనిమిదున్నరకు తల్లి, ముగ్గురు పిల్లలు కలిసి భోజనం చేశారు. రాత్రి 11 గంటలకు చెన్నయ్య ఇంటికి తిరిగి వచ్చాడు. అర్ధరాత్రి 12 గంటలకు భార్యకు కడుపునొప్పి రావడంతో.. కాపాడమంటూ ఇంటి బయటకు వచ్చి కేకలు వేశాడు. స్థానికుల సాయంతో ఆమెను ఆస్పత్రికి తీసుకెళ్లాడు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు చెప్తున్నారు. అయితే.. ఈ ఘటనలో ఎన్నో



అనుమానాలు వస్తున్నాయి. చెన్నయ్య భార్యను మాత్రమే ఆస్పత్రికి ఎందుకు తీసుకెళ్లాడు..? పిల్లలను ఇంట్లో ఎందుకు వదిలేసి వెళ్లాడు..? పిల్లలు చనిపోయారని.. భార్య ప్రాణాలతో ఉంది కనుక ఆమెను ఆస్పత్రికి తీసుకెళ్లినట్టు ఆయన చెప్తున్నట్టు సమాచారం. పిల్లలు చనిపోయారని ఆయన ఎలా డిసైడ్ అయ్యాడు..? ఆస్పత్రికి తీసుకెళ్లి నిర్ధారించుకోవాలన్న ఆలోచన రాలేదా..? భార్యను మాత్రమే ఆస్పత్రికి తీసుకెళ్లడం వెనుక కుట్ర ఏంటి..? కనీసం స్థానికులకు అయినా... పిల్లల విషయం ఎందుకు చెప్పలేదు..? భార్యతో పాటు ఆస్పత్రిలో ఉన్నాడే గానీ.. పిల్లలను చూసేందుకు కనీసం ఇంటి దగ్గరకు రాలేదు చెన్నయ్య. అలా ఎందుకు చేశాడు..? ఈ విషయాలన్నీ విచారణలో తేలాల్సి ఉంది.

# మయన్మార్, బ్యాంకాక్‌లో విలయం..

(మొదటి పేజీ తరువాయి)

అయితే ఆయా దేశాల్లో భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 4వరకు పరిమితం కావడంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. మయన్మార్ రాజధాని నేపిడా, మాండలే సహా ఆరు ప్రాంతాలు, రాష్ట్రాల్లో ఎమర్జన్సీ ప్రకటించారు. భూప్రకంపల ప్రభావంతో రెండవ పెద్ద నగరం మాండలేలో ఐకానిక్ వంతెన కుప్ప కూలిపోయింది. నగరంలో భూప్రకంపన తీవ్రత 6.4గా నమోదైంది. దేశంలో పలు చోట్ల ఎత్తైన ప్రార్థనా మందిరాలు, గోపురాలు కూలిపోయాయి. భూకంపం నేపథ్యంలో మయన్మార్ సైనిక ప్రభుత్వం అంతర్జాతీయ సాయం కోరింది. మానవతా దృక్పథంతో సాయం అందజేయాలని ప్రపంచ దేశాలకు ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. భూకంపం ప్రధాన కేంద్రం వాయవ్య నగరం సగాయింగ్‌లో 10 నుంచి 30 కిమీ లోతులో ఉన్నట్లు- యుఎస్‌జిఎస్ తెలియజేసింది. ప్రాథమిక సమాచారం ప్రకారం భూకంపం వల్ల గణనీయ స్థాయిలో నష్టం సంభవించిందని రెడ్ క్రాస్ తెలియజేసింది. 'మానవతావాద సాయం అవసరాలపై సమాచారం ఇంకా సమీకరిస్తున్నాం' అని సంస్థ తెలిపింది. బ్యాంకాక్‌లో కుప్పకూలిన భవనం ప్రదేశం నుంచి శిథిలాలు తన ట్రక్కును బలంగా తాకినప్పుడు ఒక నిర్మాణ కార్మికుడు దుర్మరణం చెందగా, శిథిలాల కింద మరొకరు నలిగిపోయినట్లు చెప్పాడు. మొత్తం ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు-, 90 మంది గల్లంతైనట్లు థాయిలాండ్ రక్షణ శాఖ మంత్రితెలిపారు. ప్రస్తుతం సాగుతున్న రక్షణ, సహాయ కార్యక్రమాల గురించి ఆయన ఇతర వివరాలు తెలియజేయలేదు.



కానీ, కూలిపోయిన భవనం వెలుపల నుంచి ఇప్పటి వరకు ఏడుగురిని రక్షించినట్లు- సహాయక సిబ్బంది తెలిపారు. బ్యాంకాక్‌కు ప్రముఖ చతుచాక్ మార్కెట్ సమీపంలో భవనం కూలిపోయినప్పటి వీడియో సోషల్ మీడియాలో వైరల్ కాగా, టాప్‌లో ఒక క్రేన్ ఉన్న బహుళ అంతస్తుల భవనం కుప్పకూలినప్పుడు దుమ్ము ధూళి వ్యాపించగా, జనం భయంతో కేకలు వేస్తూ పరుగులు తీయడం కనిపించింది. భూకంపం ధాటికి భవనాలు అటూ ఇటూ ఊగిపోవడంతో జనం రోడ్లపైకి పరుగులు పెట్టారు. భారీ భవంతులపైన ఉన్న స్విమ్మింగ్ ఫూల్స్ నుంచి జలధారలు కిందికి రావడం కనిపించింది. పలు చోట్ల శిథిలాల నుంచి రక్షించమని ఆర్తనాదాలు వినిపించాయి. బ్యాంకాక్‌లో ఇతర ప్రదేశాల్లో తమ భవనాల్లో నుంచి ఖాళీ చేయించిన ప్రజలను దూరంగా ఉండవలసిందని హెచ్చరించారు

# భవిష్యత్తు అంతా భారతీయులదే

ఐఐటీ మద్రాస్ స్టార్టప్ అగ్నికల్ మంచి విజయాలు అందుకుందని చెప్పారు. ఇక్కడి స్టార్టప్‌లు 80 శాతం విజయవంతం అవుతున్నాయన్నారు. ఐఐటీ మద్రాస్‌లో దాదాపు 40 శాతం మంది తెలుగు విద్యార్థులే ఉన్నారని అన్నారు. ఐఐటీల స్థాపన దేశ విద్యారంగంలో గొప్ప అడుగు అని చెప్పుకొచ్చారు. ఆర్థిక సంస్కరణలు దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని సమూలంగా మార్చేశాయన్నారు. 1991 ఆర్థిక సంస్కరణలు ఎంపిక కాదు.. తప్పనిసరి అని అన్నారు. రాజకీయ సంస్కరణలతో సోవియట్ రష్యా అనేక దేశాలుగా విడిపోయిందన్నారు. అదే సమయంలో చైనా ఆర్థిక సంస్కరణలు ప్రారంభించిందని తెలిపారు. ఆర్థిక సంస్కరణల తర్వాత చైనా ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని వెల్లడించారు. భారత్ కూడా ఆర్థిక సంస్కరణల తర్వాత అభివృద్ధి బాట పట్టిందని తెలిపారు. బ్రిటిష్ వారు దేశం నుంచి అంతా తీసుకెళ్లారని.. ఒక్క ఇంగ్లీష్ భాషను మనకు వదిలేశారన్నారు. 1990లలో కమ్యూనికేషన్ రంగం బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ గుత్తాధిపత్యంగా ఉండేదన్నారు. సంస్కరణల తర్వాత కమ్యూనికేషన్ల రంగంలో ప్రైవేటు సంస్థలు వచ్చాయన్నారు. కమ్యూనికేషన్ల రంగంలో ప్రైవేట్ సంస్థల రాక ఓ గేమ్ ఛేంజర్ అని సీఎం తెలిపారు. బిల్‌గేట్స్‌ను మొదట నేను కలుస్తానని అడిగినప్పుడు రాజకీయ నేతలతో నాకు సంబంధం లేదని ఆయన అన్నారు. నేను ఆయన్ను ఒప్పించి అపాయింట్‌మెంట్ తీసుకున్నా. బిల్‌గేట్స్‌తో నేను 45 నిమిషాలు మాట్లాడా. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్‌ను నెలకొల్పాలని కోరా.

## కేంద్ర ఉద్యోగులకు శుభవార్త

**న్యూఢిల్లీ,వ (క్రైమ్ మిర్రర్):** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మోదీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. డియర్‌నెస్ అలవెన్స్ 2 శాతం పెంచింది. డీఏ పెంపు ప్రతిపాదనలకు కేంద్ర మంత్రివర్గం ఆమోద ముద్రవేసింది. తాజా నిర్ణయంతో జూలై ఒకటి నుంచి చెల్లించాల్సిన డియర్‌నెస్ అలవెన్స్ రేటు 53శాతం నుంచి 55శాతానికి పెరిగింది. కేంద్రం నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వంలోని దాదాపు కోటిమందికిపైగా ఉద్యోగులకు లబ్ధి చేకూరనున్నది. ఇందులో 48లక్షల మంది ఉద్యోగులు, 67లక్షల మంది పెన్షనర్లు ఉన్నారు. ప్రస్తుతం 7వ వేతన సంఘం సిఫార్సుల ప్రకారం ఉద్యోగుల జీతభత్యాలు నిర్ణయిస్తున్నారు.

## తెలంగాణ, ఏపీలో అసెంబ్లీ సీట్లు
# ఎందుకు పెంచరు?

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ చేపట్టరాదంటూ సీఎం గురువారం శాసనసభలో తీర్మానం ప్రవేశపెట్టారు. సీఎం ప్రసంగం అనంతరం ఈ తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించినట్లు స్పీకర్ ప్రకటించారు. తీర్మానంపై సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో ప్రధాన మంత్రులు ఇందిరాగాంధీ, వాజ్‌పేయి జనాభా లెక్కన కాకుండా, ఉన్న 543 పార్లమెంటు సీట్లనే కొనసాగిస్తూ పునర్విభజన చేశారని గుర్తుచేశారు. అదే విధానాన్ని ఇప్పుడు కూడా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. డీలిమిటేషన్‌పై పలు వివరాలను సీఎం సభ ముందుంచారు. ఎవరినీ సంప్రదించకుండా కేంద్రం ఇష్టారీతిగా డీలిమిటేషన్‌ను చేపట్టడం మంచిది కాదని సీఎం అన్నారు. 'లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన దిశగా కేంద్రం చేస్తున్న ప్రయత్నాలు, అనుసరించబోయే విధానాలు, రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు లేకుండా జరుగుతున్న తీరుపై సభ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. అన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు, భాగస్వామ్య పక్షాలతో సంప్రదింపుల తర్వాతే పునర్విభజన ప్రక్రియ చేపట్టాలని ఈ సభ కోరుతోంది. కేంద్ర లక్ష్యాలకు అనుగుణంగా జనాభా నియంత్రణను సమర్థంగా అమలు చేసిన రాష్ట్రాలకు పునర్విభజన ప్రక్రియ శాపంగా మారకూడదు. అందుకే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియకు జనాభా ఒక్కటే ప్రామాణికం కాకూడదు. ప్రస్తుతం ఉన్న పార్లమెంటు సీట్ల సంఖ్యను యథాతథంగా కొనసాగించాలి. రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని ఇప్పుడున్న నియోజకవర్గాల సరిహద్దుల మార్పులు చేర్పులు చేపట్టాలి. తాజా జనాభా లెక్కలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్లను పెంచి మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలి. ప్రాతినిథ్య ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో నిర్దేశించిన మేరకు 119 అసెంబ్లీ స్థానాలను 153కు తక్షణమే పెంచాలని ఈ సభ తీర్మానిస్తోంది. అందుకే అవసరమైన మేరకు రాజ్యాంగ సవరణలు చేపట్టాలని ఈ సభ కేంద్రాన్ని కోరుతోంది'అని సీఎం తెలిపారు.

**గత విధానాలకు విరుద్ధంగా మోదీ చర్యలు**

గతంలో నాలుగుమార్లు పార్లమెంటు స్థానాల పునర్విభజన జరిగినప్పుడు అనుసరించిన విధివిధానాలనే రాజ్యాంగంలో పొందుపర్చారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రధాని మోదీ అందుకు విరుద్ధంగా వెళ్తున్నారని విమర్శించారు. '1971 జనాభా లెక్కల తర్వాత పునర్విభజన ప్రతిపాదన వచ్చినప్పుడు నాటి ప్రధాని ఇందిరాగాంధీ.. జనాభా ప్రాతిపదికన పునర్విభజన జరిగితే రాష్ట్రాల మధ్య అంతరం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రాల మధ్య సహృద్భావ వాతావరణం చెడిపోతుందని భావించి.. 25 ఏళ్లపాటు పాతవాటినే కొనసాగించాలని నిర్ణయించారు. ఆ సంఖ్య ప్రకారమే వాటి పునర్విభజన చేయాలని చట్టాన్ని సవరించారు. 543 స్థానాలకుగాను దక్షిణాది 6 రాష్ట్రాల్లో ఉన్న 130 నియోజకవర్గాలను పునర్విభజించారు. 2006 తర్వాత జరిగిన పునర్విభజనలో నాటి ఉమ్మడి రాష్ట్రంలో 42 నియోజకవర్గాలను ఎస్సీ, ఎస్టీ జనాభా ఆధారంగా మొత్తం సంఖ్య పెరగకుండా పునర్వి భజించారు. 2002 జనాభా లెక్కల తర్వాత నాటి ప్రధాని వాజ్‌పేయి కూడా ఇందిరాగాంధీ విధానాన్నే అనుసరించి మరో 25 ఏళ్లపాటు అదే సంఖ్య కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నారు. కానీ ప్రస్తుత ప్రధాని మోదీ మాత్రం అందుకు భిన్నంగా పనిచేస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాల ఆందోళన తెలిపేందుకు ఇటీవల తమిళనాడు సీఎం స్టాలిన్ దక్షిణాది రాష్ట్రాల సీఎంలు, ప్రజా ప్రతినిధులతో చెన్నైలో సమావేశం నిర్వహించారు. కానీ, కేంద్రం అలాంటి నిర్ణయమే తీసుకోలేదని కొందరు కేంద్ర మంత్రులు అంటున్నారు.

# కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల్లో అశాంతి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పాలనలో ప్రజలు అశాంతిగా ఉన్నారని, ఈ పాలన ఎప్పుడు ఆగిపోతుందోనని ఎదురుచూస్తున్నారని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. శాసనమండలిలో ఇవాళ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీల విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడారు. అప్పులపై కాంగ్రెస్ నేతల తప్పులు బయటపడ్డాయని అన్నారు. రాష్ట్రం అప్పులు మొత్తం రూ.4.42 లక్షలుగా పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం రూ.8 లక్షల కోట్లు అప్పులున్నాయని దుష్ప్రచారం చేస్తున్నారని కవిత విమర్శించారు. అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా నిజాలు చెప్పాలని అన్నారు. అబద్దాలు చెబుతున్నామని కాంగ్రెస్ పార్టీ ఒప్పుకుంటే మర్యాదగా ఉంటుందని సూచించారు. ప్రజలు, రైతులు, మహిళలు ఇలా అన్ని వర్గాల సమస్యలపై గళమెత్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రతి రోజూ వినూత్న రీతిలో నిరసనలు తెలిపామని గుర్తుచేశారు. కేసీఆర్‌పై ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలపై కూడా సభలో నిరసన తెలిపామని అన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్‌పై తాము చేసిన పోరాటానికి ప్రభుత్వం దిగొచ్చిందని, ఎప్పటికప్పుడు ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను విడుదల చేస్తామని మండలి సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించారని చెప్పారు. ప్రకటించిన విధంగా సీఎం ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను విడుదల చేసేవరకు తాము ప్రశ్నిస్తూనే ఉంటామని కవిత అన్నారు. కాళేశ్వరం బ్యారేజీలు కూలిపోతాయన్నదానిలో వాస్తవం లేదని, స్వయంగా ఇరిగేషన్ మంత్రి మండలిలో ఈ విషయం చెప్పారని అన్నారు. 'నీళ్లు ఇవ్వగలిగి ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం కాదా..?' అని కవిత ప్రశ్నించారు. ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని చెప్పారు. ఏప్రిల్ 27న ఎల్కతుర్తి వద్ద బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ జరుగుతుందని ఆమె తెలిపారు.

## అర్హులందరికీ కార్డులు..సన్నబియ్యం

**నల్లగొండ, (క్రైమ్ మిర్రర్):** అర్హులందరికీ రేషన్ కార్డులతో పాటు, సన్నబియ్యం ఇస్తామన్న వాగ్దానానికి కట్టుబడి ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆ దిశగా అడుగులు వేశామని అన్నారు. ఇందిరమ్మ పాలనలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నామని అన్నారు. ఈ క్రమంలో ఉగాది రోజున పేదల జీవితాల్లో విప్లవాత్మక మార్పు రానుందని మంత్రి ఉత్తమ్ అన్నారు. హుజూర్‌నగర్‌లో సన్నబియ్యం పథకాన్ని మంత్రి ఉత్తమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 85 శాతం జనాభాకు సన్నబియ్యం అందనుంది. రేషన్ బియ్యాన్ని చాలామంది ఉపయోగించుకోవడం లేదు. దొడ్డు బియ్యం తినకుండా కొందరు బ్లాక్‌లో అమ్ముతున్నారు.

# భారతదేశం ధర్మశాల కాదు

న్యూఢిల్లీ: భారతదేశం ధర్మశాల కాదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తేల్చిచెప్పారు. దేశానికి ముప్పు కలిగించేవారు ఇక్కడికి వచ్చి తిష్ట వేస్తామంటే సహించబోమని హెచ్చరించారు. విదేశాల నుంచి పర్యాటకులుగా లేదా విద్య, వైద్యం, వ్యాపారం, పరిశోధనల కోసం ఎవరైనా వస్తామంటే సాదరంగా ఆహ్వానించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కానీ, దేశంలో విధ్వంసం సృష్టించడానికి వచ్చేవారిపై కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. దేశంలోకి అక్రమంగా చొరబడేవారిపై కన్నేసి ఉంచుతామన్నారు. కీలకమైన ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు%-%2025 గురువారం లోక్‌సభలో మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది. ఈ బిల్లుపై జరిగిన చర్చ సందర్భంగా అమిత్ షా మాట్లాడారు. ప్రమాదకరమైన ఉద్దేశాలతో దేశానికి వచ్చేవారిని కచ్చితంగా అడ్డుకుంటామని తెలిపారు. అందరికీ ఆశ్రయం ఇవ్వడానికి ఇది ధర్మశాల కాదన్నారు. జాతీయ భద్రతకు ముప్పుగా మారిన వారిని అనుమతించబోమన్నారు. దేశ అభివృద్ధిలో భాగస్వాములుగా మారడానికి వచ్చేవారిని స్వాగతిస్తామన్నారు. ప్రతిపాదిత ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ చట్టంతో దేశ భద్రత మరింత పటిష్టంగా మారుతుందని అమిత్ షా వెల్లడించారు. ఆర్థిక వ్యవస్థకు, వ్యాపార రంగానికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు. మన దేశాన్ని సందర్శించే ప్రతి ఒక్కరి సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి ఈ చట్టం అవసరమని తెలియజేశారు. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అక్రమ చొరబాటుదార్లను ముద్దు చేస్తోందని అమిత్ షా ధ్వజమెత్తారు. చట్టవిరుద్ధంగా దేశంలోకి ప్రవేశించినవారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. బెంగాల్ ప్రభుత్వం భూమిని అప్పగించకపోవడం వల్ల భారత్%-%బంగ్లాదేశ్ సరిహద్దులో 450 కిలోమీటర్ల మేర కంచె నిర్మాణం నిలిచిపోయిందని చెప్పారు. అక్కడ కంచె నిర్మించడానికి ప్రయత్నాలు జరిగినప్పుడల్లా తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు అలజడి సృష్టిస్తున్నారని, మతపరమైన నినాదాలు చేస్తున్నారని విమర్శించారు. చొరబాటుదార్లపై తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రేమాభిమానాలు ప్రదర్శిస్తుండడం వల్లే కంచె



## బ్యాంకాక్ పర్యటనలో ఎమ్మెల్యే మక్కన్ సింగ్

### భూకంపం నుంచి బయటపడ్డట్లు సమాచారం



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మయన్మార్‌లో శుక్రవారం మధ్యాహ్నం భారీ భూకంపాలు చోటు- చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ భూకంపాల ప్రభావం కారణంగా బ్యాంకాక్‌లో భారీ భూప్రకంపనలు సంభవించాయి. ఛాతుచక్ జిల్లాలోని ఓ ఎత్తైన భవనం కుప్పకూలిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు బలయ్యారు. మరో 30 మంది శిథిలాల కింద చిక్కుకు పోయారు. ఈ నేపథ్యంలోనే బ్యాంకాక్ టూరులో ఉన్న రామగుండం ఎమ్మెల్యే కుటుంబం తృటిలో తప్పించుకుంది. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ తన కుటుంబంతో కలిసి ప్రస్తుతం బ్యాంకాక్ టూరులో ఉన్నారు. మక్కన్ సింగ్ ఫ్యామిలీ తిరుగుతున్న ప్రదేశంలోనూ భూప్రకంపనలు సంభవించినట్లు తెలుస్తోంది. అదృష్టం కొద్దీ ప్రాణాలతో బయటపడ్డారు. అంతేకాదు.. భూప్రకంపలు వచ్చిన ప్రదేశాల్లో ఇండియాకు చెందిన వాళ్లు పెద్ద మొత్తంలో ఉన్నట్లు- సమాచారం. కాగా, శుక్రవారం మధ్యాహ్నం సమయంలో మయన్మార్లో వరుసగా రెండు భూకంపాలు వచ్చాయి. రెక్టార్ స్కేల్‌పై ఆ భూకంపాల తీవ్రత 7.7, 6.4గా నమోదైంది. మయన్మార్‌లో వచ్చిన భారీ భూకంపాల ప్రభావం బ్యాంకాక్‌తో పాటు భారత్, బంగ్లాదేశ్, చైనాలపై కూడా పడింది. మూడు దేశాల్లోనే పలు చోట్ల భూప్రకంపనలు సంభవించాయి. ప్రస్తుతం భూకంపాలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. జనం రోడ్ల మీద భయంతో అరుస్తూ పరుగులు పెడుతున్న దృశ్యాలు కలవరపెడుతున్నాయి.

## భద్రాచలం ప్రభుత్వా దవాఖాన వద్ద ఉద్రిక్తత

### భవనం కూలిన ఘటనలో న్యాయం చేయాలని ఆందోళన

భద్రాచలం, మార్చి28(ఆర్ఎన్ఎ):భవనం కుప్పకూలిన ఘటనలో శిథిలాల కిందపడి చనిపోయిన మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని కుల సంఘాలు, వామపక్ష, కుల సంఘా నాయకులు, తాపీమేస్త్రి ఉపేందర్ బంధువులు ఆందోళనకు దిగారు. బాధిత కుటుంబాలకు రూ.కోటి నష్ట పరిహారం చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాతే మృతదేహాలకు పోస్టుమార్టం చేయాలని ప్రభుత్వ దవాఖాన మార్చురీ ఎదుట ధర్నాకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు హాస్పిటల్‌కు చేరుకున్నారు. వారికి సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. శ్రీపతి సేవా ట్రస్టు పేరిట భద్రాచలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఆరు అంతస్థుల భవనం బుధవారం కూలిన ఘటన విషాదాన్ని మిగిల్చిన సంగతి తెలిసిందే. శిథిలాల కింద చిక్కుకుని తాపీమేస్త్రి ఉపేందర్, కార్మికుడు కామేశ్వర్‌రావు మృతిచెందారు. గురువారం శిథిలాల్లో చిక్కుకుపోయిన తాపీమేస్త్రి కామేశ్వర్‌రావును అధికారులు ప్రాణాలతో బయటకుతీశారు. కానీ అప్పటికే కాలు, చెయ్యి నుజ్జునుజ్జయి, తీవ్ర రక్తస్రావం జరిగిన కామేశ్వర్‌రావు దవాఖానకు తరలించిన వెంటనే ప్రాణాలు వదిలాడు. శుక్రవారం ఉదయం ఉపేందర్ మృతదేహాన్ని శిథిలాల కిందినుంచి రెస్క్యూ సిబ్బంది వెలికి తీసింది.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అధికారం మదంతో మాట్లాడుతున్నాడు

### యు.పి.ఎఫ్ మరియు బీసీ సంఘం నాయకుడు బొల్ల శివశంకర్



**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్ :** కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ అధికారం మదంతో ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నాడని యు.పి.ఎఫ్ మరియు బీసీ సంఘం నాయకుడు బొల్ల శివశంకర్ శుక్రవారం విలేకరుల సమావేశంలో అన్నారు. పిచ్చోడు చేతికి రాయి ఇచ్చినట్లుగా ఎమ్మెల్సీ రావడంతో పిచ్చి కుక్కలా బల్మూరి వెంకట్ చిల్లరగా మాట్లాడుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కుక్క బిస్కెట్లకు ఆశపడి ఎమ్మెల్సీ కవితపై నిరాధార ఆరోపణలు చేస్తున్నాడు. బల్మూరి వెంకట్ కు ఎమ్మెల్సీ కవిత గురించి మాట్లాడే స్థాయి ఉందా.. బచ్చాగాడు బిచ్చగానిగా ఉండాలి.. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఏం లేదని.. రాజకీయ కక్షతో కేసులు పెట్టారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చెబుతుంటే.. తెలంగాణ కాంగ్రెస్ నేతలు కవితపై ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఏం జరిగిందో రాహుల్ గాంధీని అడిగి కాంగ్రెస్ నేతలు తెలుసుకుంటే బెటర్. ఏదో రేవంత్ రెడ్డి మెప్పు కోసం అడ్డగోలుగా మాట్లాడితే ఊరుకునేది లేదు. లిక్కర్ కేసు నుంచి కవితమ్మ ముత్యంలా బయటికి వస్తుంది. ఆరు గ్యారెంటీలు అమలు చేయడం చేతగాక.. ప్రజల దృష్టి మరల్చడానికే కవితపై బల్మూరి వెంకట్ పిచ్చి కూతలు కూస్తున్నాడు. రైతు రుణమాఫీ ఎంతమందికి అయిందో గ్రామాలకు వెళ్లి అడిగితే తెలుస్తుంది. అసెంబ్లీలో మిత్రపక్షమైన సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావే రుణమాఫీ సగం మందికి కూడా కాలేదని చెప్పాడు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలే అసెంబ్లీలో తమ నియోజకవర్గంలో రుణమాఫీ కాలేదని చెబుతున్నారు. బల్మూరి వెంకట్ ముందు వీటి గురించి మాట్లాడితే మంచిది. కవిత గురించి మరోసారి మాట్లాడితే ఊరుకునేది లేదని బొల్ల శివశంకర్ హెచ్చరించారు.

## ఎస్ఎల్‌బిసి వద్ద కొనసాగుతున్న సహాయకచర్యలు

### చనిపోయిన వారి ఆచూకీ కోసం నిరంతరంగా శ్రమ

**నాగర్‌కర్నూల్, (క్రైమ్ మిర్రర్):** నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట ఎస్ఎల్‌బీసీ సొరంగంలో సహాయక చర్యలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. సొరంగం లోపల జరుగుతున్న సహాయక చర్యల్లో పాల్గొంటున్న సహాయక బృందాల ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు నిరంతరాయంగా పనిచేస్తున్న సహాయక బృందాల సహాయక చర్యలపై అభినందిస్తూ, రెట్టింపు వేగంతో సహాయక చర్యలను కొనసాగించాలని అధికారులకు సూచించారు. జీఎస్ఐ అధికారుల సూచనలకు అనుగుణంగా ప్రమాద ప్రదేశం నుంచి 30 మీటర్ల వరకు బారీ కేడింగ్ చేసినట్లు-, జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పర్యవేక్షణ జరుపుతున్నట్లు వివరించారు.




టన్నెల్ లోపల సహాయక చర్యలలో భాగంగా సొరంగంలో మట్టి తవ్వకాలు కొనసాగిస్తున్నట్లు-, తవ్వకాలకు అడ్డంకిగా ఉన్న స్టీల్‌ను తొలగిస్తూ, ఎప్పటికప్పుడు ఊట నీటిని పంపుల ద్వారా బయటకు తరలిస్తున్నట్లు- వివరించారు. ప్రమాద ప్రదేశం సమీపంలో మట్టి కింద ఉన్న లోకో -ట్రైన్ క్యాబిన్లను తొలగించి లోకో ఇంజిన్‌ను బయటకు తీసేందుకు, సహాయక బృందాలు పూర్తిస్థాయిలో చర్యలు వేగవంతం చేస్తున్నాయన్నారు. ప్రమాద ప్రదేశం సమీపంలో ఉన్న పెద్దపెద్ద బండరాళ్లను ఎస్కవేటర్ ద్వారా తొలగిస్తూ, టీ-బీఎం భాగాలను అల్ట్రా థర్మల్ కట్టర్‌తో కట్ చేస్తూ వాటి భాగాలను లోకో -ట్రైన్ ద్వారా బయటకు తీసుకువస్తున్నట్లు- తెలిపారు. తవ్వకాల ద్వారా తీస్తున్న మట్టిని కన్వేయర్ బెల్ట్ గుండా బయటకు తరలిస్తున్నట్లు-, ప్రమాద ప్రదేశ సమీపం వరకు కన్వేయర్ బెల్ట్‌ను పొడిగించేందుకు చర్యలు చేపట్టామన్నారు.

## ఏసిబికి చిక్కిన ఆదిలాబాద్ మెడికల్ ఆఫీసర్

**ఆదిలాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఓ మెడికల్ షాపు నిర్వాహకుడి నుంచి రూ.30వేలు లంచం తీసుకుంటూ ఆదిలాబాద్ జిల్లా ఎక్స్టె-న్షన్ మెడికల్ అధికారి రవిశంకర్ ఏసీబీకి పట్టు-బడ్డారు. మాస్ మీడియా అధికారిగా అదనపు బాధ్యతలు కూడా నిర్వహిస్తున్న ఆయన గుడిహత్నూరు మండలం మన్నూరు గ్రామంలో మూడు రోజుల క్రితం ఓ మైనర్ బాలిక అబార్షన్ విషయంలో తన మెడికల్ షాపు నుంచే మందులు సరఫరా అయ్యాయని అనుమానాలు వ్యక్తం చేస్తూ స్థానికంగా ఉన్న ఓ మెడికల్ షాపును తనిఖీ చేశారు. ఈ కేసులో తన పేరు లేకుండా ఉండాలంటే రూ. 30 వేలు ఇవ్వాలని షాపు నిర్వాహకుడిని డిమాండ్ చేశాడు. అధికారి అడిగిన ప్రకారం లంచం ఇచ్చేందుకు ఒప్పుకున్న షాపు నిర్వాహకుడు శుక్రవారం డీఎంహెచ్ కార్యాలయంలో ఆ మొత్తం ఇచ్చేందుకు వెళ్లాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా రవిశంకర్ ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలోని మాస్ మీడియా అధికారి చాంబర్లో ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు.

## సిసిఐని ఆదానీకి కట్టబెట్టే కుట్ర: జాన్ వెస్లీ


**ఆదిలాబాద్ (క్రైమ్ మిర్రర్):** జిల్లా కేంద్రంలోని సీసీఐ సిమెంట్ పరిశ్రమను అదానీకి అమ్మేందుకు కేంద్రం కుట్ర చేస్తుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఆరోపించారు. పరిశ్రమను అమ్మితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో మూతపడ్డ సీసీఐ సిమెంట్ పరిశ్రమను ఆయన ఇవాళ (మార్చి 28) సందర్శించారు. వెంటనే పరిశ్రమను పున:ప్రారంభించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమ కోసం మాటిచ్చి తప్పిన బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యే ఇద్దరూ రాజీనామా చేయాలన్నారు. సిమెంట్ పరిశ్రమ పునరుద్ధరణ కోసం పార్లమెంట్ వేదికగా ఉద్యమిస్తామన్న జాన్ వేస్లీ... అన్ని పార్టీలతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.

## కాంగ్రెస్ విధానాలతో కుప్పకూలిన రియల్ రంగం

### ట్విట్టర్ వేదికగా కెటిఆర్ ఘాటు వ్యాఖ్యలు

**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్ :** నగర అభివృద్ధి, రియల్ ఎస్టేట్ పరిస్థితి, ప్రభుత్వ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేస్తూ, గత పదేళ్లలో కేసీఆర్ హయాంలో నగరం సౌభాగ్యంగా ఎదిగిందని, కానీ 15 నెలల కాంగ్రెస్ పాలనలో అభాగ్యంగా మారిందని విమర్శించారు. హైదరాబాద్ నగరాభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీసిందని కేటీఆర్ ఆరోపించారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో నగరంలోని రియల్ ఎస్టేట్ మార్కెట్ పూర్తిగా కుంచించుకుపోయిందని తెలిపారు. పేదల ఇళ్లను బుల్డోజర్లతో నేలమట్టం చేస్తున్న ప్రభుత్వం, పెద్దల ఆస్తులతో సెటిల్మెంట్లు చేస్తోందని విమర్శించారు. గత త్రైమాసికంలో హైదరాబాద్‌లో ఇండ్ల విక్రయాలు 49శాతం తగ్గాయని, ఆఫీస్ లీజింగ్ రంగం 41శాతం క్షీణించిందని గణాంకాలతో తెలిపారు. వ్యవసాయ రంగంలో మాత్రమే కాదు, రియల్ వ్యాపారుల పరిస్థితి కూడా దారుణంగా మారిందని, కాంగ్రెస్ పాలనలో వ్యాపారస్తులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని అన్నారు.కేటీ-ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి పరోక్షంగా హితబోధ చేశారు. కూల్చడం కంటే కట్టడాన్ని నేర్చుకోవాలని, అబద్దాల కన్నా అభివృద్ధిని ప్రోత్సహించాలని సూచించారు. 'జాగో తెలంగాణ జాగో!' అంటూ తెలంగాణ ప్రజలను అప్రమత్తం చేశారు. తెలంగాణలో రియల్ ఎస్టేట్ పరిస్థితి, హైదరాబాద్ నగరాభివృద్ధి, కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు తదితర అంశాలపై కేటీఆర్ వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## విష్ణుప్రియకు కోర్టులో చుక్కెదురు



**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్ :** బెట్టింగ్ యాప్‌ల కేసులో నటి విష్ణుప్రియకు తెలంగాణ హైకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. మియాపూర్ పోలీసులు తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కొట్టేయాలంటూ ఆమె హైకోర్టులో ఇటీవల పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను శుక్రవారం తెలంగాణ హైకోర్టు విచారించింది. ఎఫ్ఐఆర్ కొట్టేసేందుకు.. అలాగే ఈ దర్యాప్తుపై స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరించింది. అంతేకాకుండా..ఈ కేసులో పోలీసులకు సహకరించాలని విష్ణు ప్రియను హైకోర్టు ఆదేశించింది. అలాగే చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని పోలీసులకు హైకోర్టు స్పష్టం చేసింది. బెట్టింగ్ యాప్‌లపై ప్రచారం చేసిన పలువురు నటులు, ఇన్‌ఫ్లూయన్సర్లపై మియాపూర్‌తోపాటు పంజాగుట్ట పోలీసులు పలు కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో వారిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి విచారిస్తున్నారు.

## పాలమూరు-రంగారెడ్డికి జాతీయ ప్రతిపాదన తిరస్కరిస్తూ తిప్పి పంపిన కేంద్రం

న్యూఢిల్లీ,మార్చి28(ఆర్ఎన్ఎ): పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం వెనక్కు పంపింది. కృష్ణా నదీ జలాల వినియోగంపై రెండు రాష్ట్రాల మధ్య ప్రస్తుత వివాదం సుప్రీంకోర్టులో ఉందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కృష్ణా ట్రిబ్యునల్2 ఇందుకు సంబంధించిన విచారణ చేపడుతోందని కేంద్ర జలశక్తి శాఖ అధికారులు ప్రస్తావించారు. కోర్టు వివాదం నేపథ్యంలో.. ఈ ప్రాజెక్టు టెక్నో ఎకనామిక్ రిపోర్ట్‌ను పరిగణనలోకి తీసుకోవడం సాధ్యం కాదని కేంద్ర జలశక్తి శాఖ తేల్చిచెప్పింది. ఈ నేపథ్యంలో ప్రతిపాదనలు తెలంగాణ రాష్ట్రానికి తిరిగి పంపినట్లు లోక్‌సభలో కేంద్రం తెలిపింది. 2022 సెప్టెంబర్‌లో ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర జల సంఘానికి ప్రతిపాదనలు పంపిందని కేంద్ర ప్రభుత్వం గుర్తుచేసింది. 2024 డిసెంబర్‌లో ఈ ప్రతిపాదనలు తిప్పి పంపామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. లోక్‌సభలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు విషయంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్న అడిగారు. ఈ ప్రశ్నకు జలశక్తి శాఖ సహాయ

## కాలం చెల్లిన స్వీట్స్ రీ సైక్లింగ్

### మళ్లీ కొత్తగా స్వీట్స్ తయారీ.. మల్లాపూర్ ఆమన్ స్వీట్స్ షాప్‌పై దాడి

### లైసెన్స్ రద్దు చసి, షాపు సీజ్ చేసిన అధికారులు

**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్ :** ప్రముఖ స్వీట్ షాపులో కూడా కల్తీ జరుగుతుందని విషయం ఇప్పుడు బయటపడింది.. ప్రముఖ స్వీట్ షాపులకు సరఫరా చేస్తున్నా తయారీ కేంద్రం పైన ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారులు సోదాలు నిర్వహించారు.. ఈ సోదాల్లో భయంకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి.. మల్లాపూర్ లోని అమన్ స్వీట్స్ తయారీ కేంద్రం పైన ఫుడ్ సేఫ్టీ అధికారులు సోదాలు నిర్వహించారు.. భయంకరమైన నిజాలతో వెంటనే దానిని సీజ్ చేయడం జరిగింది.. స్వీట్ షాపుల్లో మిగిలిపోయిన లేదా కాలం చెల్లిన స్వీట్స్ ని అన్నిటిని ఇక్కడికి చేర్చి వాటితో మళ్లీ కొత్త స్వీట్స్ తయారు చేసి అదే స్వీట్ షాప్ లోకి పంపిస్తున్నారు. కాలం చెల్లిన స్వీట్స్ ని రీసైకిల్ చేసి కొత్త స్వీట్స్ పై కొత్త లేబులింగ్ చేసి తిరిగి షాపుల్లోకి సప్లై చేస్తున్నారు.. దీంతో పాటు నాసిరకం వస్తువులను వాడుతున్నారు.. అపరిశుభ్రత మధ్యలో స్వీట్స్ ను తయారుచేసి సప్లై చేస్తున్నట్లు- ఫుడ్ సేఫ్టీ అధికారుల విచారణలో బయటపడింది ..దీంతో స్వీట్ షాపు స్వీట్ కర్మగారాన్ని వెంటనే అధికారులు సీజ్ చేశారు.. దాని లైసెన్సులు కూడా రద్దు చేస్తున్నట్లు- ప్రకటించారు. మల్లాపూర్ లో అమన్ స్వీట్స్ తయారీ కేంద్రం లో విజిలెన్స్, ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ చేశారు. ఈ దాడిలో, సరైన పరిశుభ్రత మరియు పారిశుధ్య నిర్వహణ లోపం, ఆహార పదార్థాల లేబులింగ్, రికార్డుల గడువు ముగిసిన ఆహార పదార్థాలను చూసి అవాక్కు అయ్యారు. గడువు ముగిసిన స్వీట్లను మళ్లీ కొత్త స్వీట్లు- తయారీలో వాడటన్ని, పరిశుభ్రత లేని ప్రదేశంలో తయారు చేయడం అధికారులు గుర్తించారు. వేరే జిల్లా లో తీసుకున్న లైసెన్సుతో మల్లాపూర్ లో పరిశ్రమను ఏర్పాటు చేయడం పై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. లైసెన్సు క్యాన్సల్ చేస్తున్నామని తెలిపారు. శాంపిల్ ను సేకరించి ల్యాబ్ కు పంపిస్తున్నమని తెలిపారు.

## చరిత్రలో నిలిచిపోయేలి బిఆర్ఎస్ రజతోత్సవ సభ

### బిఆర్ఎస్ నేతలు వినోద్ తదితరుల వెల్లడి

**హన్మకొండ,హైదరాబాద్ :** హనుమకొండలో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోయేలా ఉంటుందని మాజీ ఎంపి వినోద్ కుమా÷- అన్నారు. సభ ఏర్పాట్లపై బీఆర్ఎస్ నేతలు మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ, ఎల్కతుర్తిలో జరగబోయే రజతోత్సవ సభ కొత్త తరానికి కొత్త ఆలోచనలు కలిగించే వేదికగా మారుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలిపిన ఘనత బీఆర్ఎస్‌దే అని పేర్కొన్నారు. గతంలో తెలుగుదేశం, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బీఆర్ఎస్‌పై విమర్శలు చేశాయని, అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు అన్నింటికన్నా ప్రత్యేకమని అన్నారు. మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, 25 వసంతాల పండుగకు లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నారని, ఈ సభ తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపుగా మారనుందని చెప్పారు. కేసీఆర్ స్పెషల్ ఆదేశాల మేరకు సభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు- పూర్తి చేశామని తెలిపారు.

ఎడిటోరియల్



# బంగ్లాతో మళ్లీ చెలిమి!

నిరుడు ఆగస్టులో జరిగిన తిరుగుబాటులో అప్పటి బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా పదవి కోల్పోయి భారత్‌లో ఆశ్రయం పొందుతున్నప్పటి నుంచీ భారత%–%బంగ్లాల మధ్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్న నేపథ్యంలో తొలిసారి ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశ ప్రధాన సలహాదారు మహ్మద్ యూనుస్‌కు లేఖ రాయటం ఆహ్వానించదగ్గ పరిణామం. బంగ్లా జాతీయ దినోత్సవం సందర్భంగా త్యాగాల పునాదులపై నిర్మితమైన ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవాలని ఆకాంక్షించారు. పదిహేనేళ్లు పాలించిన హసీనా మత ఛాందసుల్ని అదుపులో పెట్టడంలో సాధించిన విజయాలు ప్రశంసనీయమైనా, రిగ్గింగ్‌తో విజయాన్ని చేజిక్కించుకోవటం, విపక్ష నేతలను ఏళ్ల తరబడి జైళ్లపాలు చేయటం వంటి ధోరణుల్ని ఎవరూ జీర్ణించుకోలేక పోయారు. తిరుగుబాటు జరి గాక, జనం పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్టయింది. హసీనా పార్టీ అవామీ లీగ్ నేత లపైనా, కార్యకర్తలపైనా దాడులతో పాటు ఆ పార్టీకి మద్దతు పలికారంటూ పలువురి ఆస్తుల్ని ధ్వంసం చేయటం మితిమీరింది. ఈ అరాచకం ఆపకపోగా అంతా సవ్యంగా ఉందంటూ యూనుస్ దబాయింపులకు దిగారు. మతఛాందసులది పైచేయి అయి మహిళలపైనా, మైనారిటీ హిందూ వర్గంపైనా దాడులకు పూనుకుంటున్నా... వివిధ ప్రాంతాల్లో హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు, దొంగతనాలు బాగా పెరిగినా అదంతా తప్పుడు ప్రచారమని కొట్టిపారేశారు. గత డిసెంబర్‌లో ఆ దేశాన్ని సందర్శించిన మన విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి ఈ నేరాలకు సంబంధించిన సాక్ష్యాధారాలను బంగ్లా విదేశాంగ సలహాదారు మహమ్మద్ తౌహిద్ హుస్సేన్‌కు అందజేశారు.

భౌగోళిక రాజకీయ కోణంలో బంగ్లాదేశ్‌తో చెలిమి భారత్‌కు చాలా అవసరం. అది చిన్న దేశమే అయినా దానితో మనకు 4,096 కిలోమీటర్ల మేర సరిహద్దువుంది. ఇందులో నదీ పరీవాహక ప్రాంతం వేయి కిలోమీటర్లపైన ఉంటుంది. తాగునీటికైనా, సాగునీటికైనా తీస్తా నదీజలాలు ఆ దేశానికి ప్రాణప్రదమైనవి. ఆ నది ప్రవహించే 315 కిలోమీటర్లలోనూ 130 కిలోమీటర్లు బంగ్లాదేశ్ భూభాగంలోనే ఉంటుంది.

పశ్చిమబెంగాల్‌లోని గజల్‌డోబా బరాజ్ వల్ల భారీ మొత్తం జలాలు ఆ రాష్ట్రానికే పోతాయని, తమకు మిగిలేది అతి తక్కువని బంగ్లా వాదిస్తోంది. ఆ జలాల్లో తమకు 50 శాతం వాటా ఇవ్వాలని కోరుకుంటోంది. చివరకు కనీసం తొలి దశలో 25 శాతం ఇస్తే చాలని రాజీ కొచ్చింది కూడా. కానీ మమత అందుకు కూడా ససేమిరా అన్నారు.

వాస్తవానికి 2011లో నాటి యూపీఏ ప్రధాని మన్మోహన్ సింగ్ తీస్తా నదీజలాల పంపకంపై బంగ్లాతో సూత్రప్రాయంగా అంగీకారానికొచ్చారు. ఒప్పందం రూపొందింది. కానీ అప్పుడు కూడా పశ్చిమ బెంగాల్ సీఎంగా వున్న మమతా బెనర్జీ యూపీఏ భాగస్వామి కావటం, ఆ ఒప్పందానికి ఆమె ససేమిరా అనటంతో చివరి నిమిషంలో ఆగిపోయింది. ఫెనీ జలాల విషయంలోనూ ఇలాంటి పీటముడే పడింది. నదీజలాల అంశం తప్ప ఇతరేతర రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలు బాగుండేవి.

భారత్ పెద్దన్న పాత్ర పోషిస్తున్నదని, తమ ప్రయోజనాలను బేఖాతరు చేస్తున్నదని బంగ్లా ప్రజానీకంలో చాన్నాళ్ల నుంచి అసంతృప్తి వుంది. దానికితోడు హసీనాకు భారత్ గట్టి మద్దతుదారుగా ఉండటంవల్లే ఆమె ఇష్టారాజ్యం సాగిందని, లక్షలాదిమంది తమ కార్యకర్తలను జైళ్లలో పెట్టారని విపక్షాల ఆరోపణ. ఈశాన్య భారత్‌లో తరచు హింసాత్మక చర్యలకు పాల్పడుతూ బంగ్లాదేశ్ శిబిరాల్లో తలదాచుకునే మిలిటెంట్లను ఆమె హయాంలో భారత్‌కు అప్పగించేవారు.

ఇది కూడా అక్కడి ఛాందసవాదులకు మింగుడుపడలేదు. అయినా ఇరు దేశాలూ ఉమ్మడిగా ఎదుర్కొనాల్సిన సమస్యలూ ఉన్నాయి. ఉదాహరణకు టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిపై చైనా నిర్మించతలపెట్టిన మెడాగ్ జలవిద్యుత్ ప్రాజెక్టు ప్రపంచంలోనే అతి పెద్దది కాబోతోంది. అది మనతోపాటు బంగ్లాదేశ్ ప్రయోజనాలకు కూడా ముప్పు కలిగిస్తుంది. బంగ్లా సాగు అవసరాల్లో 55 శాతం బ్రహ్మపుత్ర నదీజలాలు తీరుస్తాయి. చైనాలోని టిబెట్‌లో యార్లుంగ్ సాంగ్పోగా మొదలై మన దేశంలో ప్రవేశించేసరికి బ్రహ్మపుత్ర అయి, బంగ్లాలో అది జమునా నదిగా మారుతుంది. ప్రస్తుత బంగ్లా వాటా జలాల్లో 5 శాతం తగ్గినా సాగు ఉత్పత్తులు 15 శాతం పడిపోతాయని మూడేళ్ల క్రితం బంగ్లా పర్యావరణ శాఖ అంచనా వేసింది. బరాజ్ నిర్మిస్తున్న ప్రాంతం భూకంపాలపరంగా ప్రమాదకరమైనది. భూ అంతర్భాగంలోని టిబెట్ పలక చురుగ్గా ఉండటమే ఇందుకు కారణం. దీనిపై ఇప్పటికే మన దేశం చైనాకు ఆందోళనను తెలియజేయగా, బంగ్లాదేశ్ సైతం ఆ బరాజ్ ప్రభావంపై రూపొందించిన నివేదికలు తమకందించాలని ఆ దేశానికి లేఖ రాసింది. బంగ్లా విముక్తి దినోత్సవంపై ప్రస్తుత పాలకులకు అంత పట్టింపు లేదు. హసీనా పతనానికి దారితీసిన ఉద్యమానికి నాయకత్వం వహించి, ప్రస్తుత ప్రభుత్వంలో ముఖ్యపాత్ర పోషిస్తున్న విద్యార్థులు తమది తటస్థ దేశంగా ఉండాలని కోరుకుంటున్నారు.




# వ్యవసాయ సంక్షోభ సవాళ్లు !

వ్యవసాయానికి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ ఇస్తున్నారు. సబ్సిడీలు అందిస్తున్నారు. ధాన్యం సజావుగానే కొంటున్నామని అంటున్నారు. పాలకులు, ప్రతిపక్ష నేతలు రైతుజపం చేస్తున్నా వారి జీవితాలు మాత్రం బాగుపడడం లేదు. నిరతంర ఉచిత విద్యుత్ ఇస్తున్న తెలంగాణ తరహాలో దేశవ్యాప్తంగా ఇస్తామని అప్పట్లో కెసిఆర్ ప్రకటించారు. అయితే ఇదొక్కటే సరిపోదు. నదుల అనుసంధానం ద్వారా ముందుగా నిరంతరంగా నీటి సరఫరా జరగాలి. ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలి. పండించిన పంటలను సక్రమంగా కొనుగోలు చేయాలి. పంటలు కొనుగోల చేయకుండా ఉచిత విద్యుత్,నీటితీరువా రద్దు, రైతుభరోసా వంటి కార్యక్రమాలు అమలు చేసినా లాభం లేదు. ఇకపోతే ఉచిత విద్యుత్ ఇస్తున్న కారణంగా...సరఫరాకు తగ్గట్లుగా ఉత్పత్తి కూడా ముఖ్యమే. దేశంలో సరిపడా విద్యుత్ ఉందా లేదా అన్న ఆలోచన చేయాలి. ఉత్పత్తి అవకాశాలు పెంచుకోవాలి. సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. అప్పుడే విద్యుత్ సమృద్ధిగా లభ్యత కాగలదు. అనేక గ్రామాలకు, ఇప్పటికీ విద్యుత్ సరఫరా లేదు. అలాంటప్పుడు పంపిణీతో పాటు, లభ్యత కూడా సవాల్ కానుంది. ముందుగా దేశంలో నిరంతర విద్యుత్ ఉత్పత్తి కోసం కృషి జరగాలి. ఉన్న విద్యుత్‌ను ఇప్పుడు సరఫరా చేయడానికే సరిపోదు. విద్యుతు ఉత్పాదకత పెంచకుండా ఉచిత విద్యుత్ సాధ్యం కాదని కూడా పాలకులు తెలుసుకోవాలి. అయితే రైతుల ఆత్మహత్యలపై నివేదికలను పట్టించుకోవడం లేదు. అధికశాతం ప్రజల జీవనాధారమైన వ్యవసాయరంగం పట్ల, రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నాయన్న విమర్శలు ఉన్నాయి. విద్యుత్ నియంత్రణ బిల్లుకు నడుం బిగించిన కేంద్రం రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తోందన్న విమర్శలు ఉన్నాయి. విద్యుత్ నియంత్రణ అంతా ఇక కేంద్రం చేతిలోకి వెళితే రాష్ట్రాలపై విద్యుత్ భారం తడిసి మోపెడు కానుంది. వ్యవసాయ రంగంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, అగ్రి బేస్డ్, ప్రాసెసింగ్ పై దృష్టి పెట్టామని, వంటనూనె గింజల ఉత్పత్తిపైనా ప్రధాని మోడీ గతంలో చేసిన ప్రకటన ఎలాంటి పురోగతి సాధించలేదు. ఎందుకంటే ఏడున్నరేళ్లుగా ఈ రంగంలో మార్పులు ఉంటే అన్నధాన్యాల ధరలు దిగి రావాలి. కానీ అలాంటి దేమీ లేదు. నిజానికి రైతులు ఉద్యమించడం వల్ల..మోడీ సాగుచట్టాలను ఉపసంహరించు కున్నారు. ఇప్పటికీ ధాన్యం కొనుగోళ్లు సాగక రైతులు ఆందోళనకు గురవుతున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించు కోవడం లేదు. ఇంతకన్నా నిర్లక్ష్యం మరోటి ఉండదు. ఆరుగాలం కష్టించి పంటలు పండిస్తున్న రైతులు కాడి దించితే మనకు కడుపులో ముద్దకూడా దిగదని గుర్తించాలి. ఈ కార్పోరేట్ల ఉత్పత్తులు మన ఆకలి తీర్చవని తెలుసుకోవాలి. రైతులకు సంబంధించి తీసుకుంటున్న చర్యలు ఫలితం ఇవ్వడం లేదు. ఇలాంటి సందర్భంలో రైతులకు మేలు చేయాలనుకుంటే సాగుచట్టాలపై విస్తృతంగా దేశవ్యాప్తంగా కాకున్నా కనీసం పార్లమెంటులో చర్చ సాగేది. నిజానికి దేశంలో నూనెగింజల ఉత్పత్తి పెరిగితే నూనెధరల పెరుగుదల జరిగేది కాదు. అందుకే వ్యవసాయ రంగం పురోగమించ డానికి తీసుకుంటున్న చర్యలు మాత్రం గొప్పగా లేవనే చెప్పాలి.

ప్రధానంగా దిగుబడులు తీవ్రంగా దెబ్బతీస్తున్నా వాటిని నిరోధించి, దేశీయంగా వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడంలో కేంద్రం విఫలం అవుతోంది. వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను తగ్గించి, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, గిట్టుబాటు ధరలు కల్పించడం వంటివన్నీ మాటలకే పరిమితం అయ్యాయి. దేశంలో వ్యవసాయరంగం అత్యంత సంక్షోభంలో కూరుకుని పోయి ఉన్న సమయంలో ఈ భారీ దిగుమతులు జరగడం గమనార్హం. చెప్పాలంటే, ఇంత భారీ మొత్తం దిగుమతుల కోసం ఖర్చు చేయకుండా, భారతీయ రైతారగంపై ఖర్చు చేసి ఉంటే పరిస్థితి ఎంతోకొంత మెరుగుపడి ఉండేది. అన్ని ప్రభుత్వాలూ రైతన్నను ఆదుకోవడం గురించీ, వ్యవసాయాభివృద్ధి గురించీ గొప్ప ఉపన్యాసాలు, హామీలు ఇవ్వడంతోనే సరిపెడు తున్నాయనే విషయం వాస్తవ పరిస్థితులను గమనించినప్పుడు అర్థం అవుతుంది. కేవలం ఒక్క సంవత్స రంలోనే దేశీయ వ్యవసాయానికి కేటాయించిన బడ్జెట్‌కన్నా మూడు రెట్లు ఎక్కువగా ఆహార ధాన్యాలను మనం దిగుమతి చేసుకున్నామంటే, మన నేతలు ఆ రంగం పట్ల ఎంత శ్రద్ధ పెడుతున్నారో అర్థమవుతుంది. హరిత విప్లవం నుంచి లబ్ధిపొంది, ఆహార ధాన్యాలలో స్వయం సమృద్ధిని సాధించిన దేశం ఇప్పుడు ఆ ఫలాలను నిర్లక్ష్యంగా జారవిడుచుకుంటూ, ఆహార ధాన్యాల దిగుమతిదారు అవుతోంది. పసుపు విప్లవాన్ని అది కావాలని ధ్వంసం చేసిన కారణంగా ఏర్పడిన ఫలితాల నుంచి మనం ఎలాంటి పాఠాలనూ నేర్చుకోలేదు. వంట నూనెల విషయంలో ఈ విప్లవం కారణంగా స్వయం సమృద్ధి సాధించిన మనం దశలవారీగా దిగుమతి సుంకాన్ని దాదాపుగా సున్నాకు దించిన నేపథ్యంలో మార్కెట్లోకి దిగుమతి ఉత్పత్తులు వెల్లువలా వచ్చిపడ్డాయి. వంట నూనెలు 60 శాతం దిగుమతి చేసుకుంటున్నాం. పెరుగుతున్న ఆహార ధరలను నియంత్రించేందుకు దిగుమతులు అవసరమన్న వాదనను అడ్డం పెట్టుకొని, విధానకర్తలు చౌకైన, సబ్సిడీ ఇచ్చిన వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను అనుమతిస్తున్నారు. దేశంలో మంచి పంటలు పండి నప్పటికీ, దిగుమతులు వెల్లువలా వచ్చి పడుతున్నాయి. దిగుమతులు ఎంత ఎక్కువగా వచ్చి పడితే, అది అంతగా సన్నకారు రైతుల జీవనోపాధిపై వేటు పడుతుంది. తమ ఉత్పత్తిని అమ్ముకోలేక, సన్నకారు రైతులు వ్యవసాయాన్ని వదిలి, చిన్నచిన్న ఉద్యోగాల కోసం పట్టణ ప్రాంతాలకు వలుసపెడుతున్నారు. దేశంలో ఉపాధి సృష్టి జరుగని పరిస్థితిలో, సన్నకారు రైతులను పట్టణాలకు వెళ్ళే పరిస్థితులు సృష్టించడమన్నది ఆర్థికంగా అర్థరహితమైన విషయం.

వ్యవసాయాభివృద్ధికి ఎంతచేసినా తక్కువే. ధాన్యం పండిస్తున్న రైతన్నలను కాపాడుకుంటేనే మనకు నోట్లోకి ముద్దపోతుంది. కార్పోఏట్ కంపెనీలను మించి వారికి రాయితీలు ఇవ్వడం కూడా మంచిదే. వ్యవసాయికంగా దేశాన్ని బలోపేతం చేస్తే..అనుబంధరంగాలను ప్రోత్సహిస్తే దేశంలో ఆకలిచావులు ఉండవు. ధాన్యానికి కొదవ ఉండదు. పండిన పంటలను తక్కువ ధరలకు ప్రజలకు అందించేలా కూడా కార్యాచరణ ఉండాలి. ఈ విషయంలో కేంద్ర రాష్ట్రాలు కలిసి వ్యవసాయాభివృద్ధికి, రైతుల సంక్షేమానికి బృహత్ ప్రణాళిక రచించాలి.

(ఆధ్యాత్మిక చింతన)



## భగవంతుడిపై భారం వేయాలి !

జీవితానుభవాలను ఉపయోగించి సాధకుడు ఆనందసాధన చేయవలసి ఉంటుంది. ఆధ్యాత్మిక సాధనలో గురుశిష్య సంబంధాలు మర్కట, మార్జాల కిశోర న్యాయాలుగా భాసిస్తాయంటారు పెద్దలు. కోతి పిల్ల తల్లిని అంటిపెట్టుకుని ఉండగా, పిల్లిపిల్ల తల్లి సంరక్షణలో జీవిస్తుంది. ఆధ్యాత్మిక సాధనలో శిష్యుడు, గురువును సంపూర్ణంగా నమ్మక ముందు మర్కట కిశోర న్యాయంగానూ, నమ్మిన తరవాత మార్జాల కిశోర న్యాయంగానూ అలరారుతాయి. అంటే, సంపూర్ణ శరణాగతి పొందిన భక్తుడి యోగక్షేమాలు భగవంతుడే చూసు కుంటాడు. కష్టాలు ముంచుకు వచ్చినా భగవంతుడిపై భారం వేసి తనకు కాదు అన్నట్లు జీవించగల కర్తవ్య పరాయణత్వం ఉంటే సుఖసంతోషాలకు లోటుండదు. సాధనలో ఆ మెట్టుదాకా ఎదిగిన తరవాత సాధకుడిని ఏ కష్టాలూ బాధించవు. మిగిలేది అంతటా ఆనందమే! మానవ జన్మ దేవదేవుని ప్రాప్తి కోసం నిర్దేశితమైంది. ఆ భగవత్ ప్రాప్తి కేవలం ఈ భూమిపైనే సాధ్యం. భక్తి ప్రపత్తి, ఆరాధన, ఆర్తి కలగలిపి సేవిస్తే భగవంతుడు మానవులకు ప్రాప్తిస్తాడని ఎందరో విశ్వసిస్తారు. ఆ ప్రాప్తిని అనుభవించి ఆ అనుభవాన్ని సర్వవ్యాప్తం చేయడమే శరణాగతి. అంతరనుభవంతో తాదాత్మ్యం చెందుతూ కీర్తన చేస్తే భగవంతుడు వశం అవుతాడు.

## ఆహారధాన్యాల దిగుమతులు

దేశీయంగా రైతుకు సవాల్

న్యూఢిల్లీ,మార్చి27(ఆర్‌ఎన్‌ఎ): దేశంలో ఆహర ధాన్యాల దిగుమతులపై దృష్టి సారించాలి. అంతేగాకుండా సమీక్షించుకోవాలి. మనదేశంలో అన్నిరకాల ధాన్యం పండుతున్న దిగుమతులు చేసుకోవడం, ఇక్కడి రైతులకు భరోసా లేకుండా చేయడం సరికాదు. అలాగే ప్రజలకు కూడా సరసమైన ధరలకు ఆహారా ధాన్యలు దక్కడం లేదని గుర్తించాలి. రైతులను ప్రోత్సహించడం ద్వారా అన్నిరకాల పంటలు పండించే అవకాశం ఉన్న భూములను ఉపయోగించుకోవాలి. రైతులను ప్రోత్సహిస్తే అన్నిరకాలు పంటలు పండిస్తారు.అందుకు మన భూములు అనుకూలంగా ఉన్నాయి.గతంలో రికార్డు స్థాయిలో 97 మిలియన్ టన్నుల గోధుమ ఉత్పత్తి అయిన నేపథ్యంలో, కేవలం 8 లక్షల టన్నుల గోధుమలను ఉక్రెయిన్, రష్యా నుంచి జీరో డ్యూటీతో దిగుమతి చేయడం ఆర్థికంగా అర్థరహితం. రైతులు గిట్టుబాటు ధర లేక ఉల్లిపాయలను వీధుల్లో పారేసిన ఘటనలు ఇంకా మనం మర్చిపోలేదు. ఇదిలా ఉండగా, గతంలో పండుగల సమయంలో ప్రభుత్వం 3 లక్షల టన్నుల చక్కెరను 25 శాతం డ్యూటీని తగ్గించి మరీ దిగుమతి చేసుకునేందుకు అనుమతించింది. పప్పు ధాన్యాలు దేశంలో విరగపండిన సమయంలో అది జరిగిందని నివేదిక వివరించింది. దీనితో ధరలు పడిపోయి, రైతులు అత్యంత చౌకగా తమ ఫలసాయాన్ని అమ్ముకోవలసి వచ్చింది.ఒక్క శనగ పప్పు మినహా మిగిలిన పప్పు ధాన్యాలు అన్నింటిపై రైతులకు లాభంలో మార్జిన్ 30 శాతం పడిపోయింది. ఇదే తరహా ధరలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి.

దేశంలో ఈసారి పండిన పెసర, కందిపప్పుకు కొనుగోలుదారులు లభ్యం కావడం లేదు. హోల్ సేల్ ధరలు పెరగకపోవడంతో పరిస్థితి ఆశాజనకంగా లేదు. భారత దేశం ఇప్పటికే లక్షల టన్నుల పప్పు ధాన్యాలను మొజాంబిక్ నుంచి దిగుమతి చేసుకునేందుకు ఒప్పందంపై సంతకాలు చేసింది. రష్యా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా నుంచి పప్పు ధాన్యాలు, నూనె గింజలను దిగుమతి చేసుకునేందుకు సంప్రదింపులు జరుపుతోంది. అమెరికా వ్యవసాయ శాఖ భారత్ సోయాబీన్ దిగుమతులను పెంచుకోవాలని సూచించ డంతో, వంట నూనెల దిగుమతులపై పెంచిన సుంకాన్ని గణనీయంగా తగ్గించడమంటే, వ్యవసాయ ఔట్‌సోర్సింగ్ అనేది మినహాయింపుగా కాక విధానమైపోయింది. ఇది మన ఆహార స్వయం పోషకత్వానికే కాదు కోట్లాది సన్నకారు రైతుల జీవనోపాధికి ముప్పుగా పరిణమించింది. ఇలాంటి విధానాలను సమీక్షించుకోవాల్సిన సమయంఉంది. అప్పుడేరైతులకు మేలు జరుగుతుంది. ఆహారాన్ని దిగుమతి చేసుకోవడం అంటే నిరుద్యోగాన్ని దిగుమతి చేసుకోవడమే అన్న వాదనలో వాస్తవం గ్రహిచాలి. చౌకైన దిగుమతులను అనుమతించడమంటే, వ్యవసాయం నుంచి రైతులను బలవంతంగా బయిటకు పంపడమే. పంటలు దిగుబడులు సమయంలో దిగుమతులు వెల్లవలా వచ్చిపడటాన్ని ఎలా సమర్థించుకుంటారు. అందువల్ల ధాన్యం ఉత్పత్తి, దిగుమతులు, ఎగుమతులు తదితర అంవాలపై స్పష్టమైన వ్యయసాయ విధానం రూపొందించుకుటే తప్పమనం సంక్షోభం నుంచి బయటకురాలేం.

# సమస్యలపై అధికారులు స్పందించి పరిష్కరించాలి

**మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ**

**మణికొండ మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ గుడ్ మార్నింగ్ మణికొండ కార్యక్రమం**

**ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకున్న నాయకులు**





గండిపేట్(క్రైం మిర్రర్): ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తున్నామని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా పుప్పాలగూడ పరిధిలోని రాఘవేంద్రనగర్ కాలనీ పరిసర ప్రాంతాల్లో సందర్శించి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ బెగొనియా గేటెడ్ కమ్యూనిటీ పక్కన గల టెన్నిస్ కోర్టుని ఆనుకోని ఉన్న 15 అడుగుల సీసీ రోడ్డు కొంత దూరం పోయిన తర్వాత మూడు అడుగులు అన్యాక్రాంతమైన దృష్ట్యా 12 అడుగులు కుదించుకుపోయిందన్నారు. ఇదే రోడ్డు చివరన బహుల అంతస్తు సముదాయాలు వెలుస్తున్నాయన్నారు. రాబోయే కాలంలో ఐదంతస్తుల సముదాయాలు అందుబాటులోకి వస్తే ప్రజల రాకపోకలకు రోడ్డులో తీవ్ర అంతరాయం కలిగే ఆస్కారం ఉందన్నారు. ఏవైనా అనుకోని సంఘటనలు జరిగి అత్యవసర వాహనాల రాకపోకలకు కూడా ఇబ్బంది కిలిగే ప్రమాదం ఉందన్నారు. విషయాలు తెలిసిన మున్సిపాలిటీ అధికారులు అట్టి భవనాలకు అనుమతులు ఇవ్వడం ఆశ్చర్యంగా ఉందన్నారు. తక్షణమే స్పందించి ఈ రోడ్డును పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈఐపీఎల్ కార్నర్ స్టోన్ అపార్ట్మెంట్ వెనుక భాగంలో ఉన్న 15 ఫీట్ల మట్టి రోడ్డు సీసీ రోడ్డుగా నిర్మించవలసిన అవసరం ఉందన్నారు. స్థానికులు ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఈ రోడ్డు నిర్మాణం చేపట్టడం లేదన్నారు. అల్కాపూర్, పుప్పాలగూడ రోడ్ నెంబర్ 7లో డ్రైనేజీ పైపులైన్ వేసిన తర్వాత గత ఆరు నెలలుగా రోడ్డు నిర్మాణం చేపట్టలేదన్నారు. సాధారణంగా పైపులైన్ వేసిన తర్వాత రోడ్డు నిర్మాణం కూడా కాంట్రాక్టు పరిధిలోకి వస్తుంది. కానీ మణికొండ మున్సిపాలిటీలో కేవలం గుంతలు తవ్వి పైపులైన్‌లు వేయడం వరకే కాంట్రాక్టర్‌ని బాధ్యుణ్ని చేసిన కారణంగా ఎక్కడ కూడా రోడ్ల నిర్మాణం జరగలేదన్నారు. ఎస్ఎంఆర్ అపార్ట్మెంట్‌కి 11 కెవీ లైన్ అతి సమీపంగా ఉన్న కారణంగా ప్రమాదం పొంచి ఉంది. విద్యుత్ అధికారులు ప్రమాదం సంభవించక ముందే అపార్ట్మెంట్ నుంచి ఈ 11 కేవీ లైన్‌ని దూరంగా జరపాలని లేకపోతే బంచ్ కేబుల్ వేయవలసిన అవసరం ఉందన్నారు. పుప్పాలగూడ పైప్‌లైన్ మెయిన్ రోడ్డు నుంచి వచ్చే ట్రాఫిక్ రాఘవేంద్ర కాలనీ మీదుగా విపరీతమైన స్పీడ్‌గా వెళ్తున్న కారణంగా స్థానికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డులో స్పీడ్ బ్రేకర్లు వెంటనే అమర్చాలన్నారు. ఇక్కడ చాలా అపార్ట్‌మెంట్లకు జలమండలి వారు ఒక నిర్ణీత సమయంలో తగినంత నీరు విడుదల చేయకపోవడం వల్ల స్థానికులు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారన్నారు. ప్రతి విషయాన్ని సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పని చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్, గోరుకంటి విఠల్, బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, సంగం శ్రీకాంత్, కిరణ్ యాలాల, మాల్యాద్రినాయుడు, భానుచందర్, సుమనళిని, తిరుపతి, చెరుకూరి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి(టీబీ) నిర్మూళన దిశగా మరో కీలక అడుగు పడింది

**రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్**



గండిపేట్(క్రైం మిర్రర్): వరల్డ్ టీబీ డేను పురస్కరించుకోని శుక్రవారం టీబీ నిర్మూలనపై అవగాహన పెంచే ఐఈసీ ప్రచార కరపత్రాలను ప్రారంభించారు. మైలార్‌దేవ్‌పల్లిలోని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ నివాసంలో ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ క్షయ వ్యాధి పూర్తిగా నయం చేయగలిగే వ్యాధి కానీ సరైన అవగాహన లేకపోవడం, నిర్లక్ష్యం కారణంగా ఇది ఇంకా సమస్యగా మారిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టీబీ ముక్త్ భారత్ లక్ష్యాన్ని ముందుంచుకోని ఉచిత పరీక్షలు, మందులు, పోషకాహార మద్దతు అందిస్తుందన్నారు. ప్రజలందరూ దీనిపై అప్రమత్తంగా ఉండి, లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేయించుకోవాలన్నారు. హెల్త్ సూపర్‌వైజర్ రహీం మాట్లాడుతూ టీబీ నిర్మూలనలో ప్రత్యేక హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా మైక్రోస్కోపీ పరీక్షలు, ఎక్స్ రే స్కానింగ్, రక్త పరీక్షలు అందిస్తున్నామన్నారు. టీబీ రోగులకు సరైన వైద్య సేవలు, పోషకాహారం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం నిక్షేపం కింద ఆర్థిక సహాయాన్ని అందదిస్తుందన్నారు. టీబీ అలర్ట్ ఇండియా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ కిరణ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో టీబీ పట్ల భయం పొగొట్టడమే కాకుండా, వైద్య పరీక్షలు చేయించుకోవడానికి ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి టీబీ లక్షణాలు కనిపించిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిల్లో ఉచితంగా అందుబాటులో ఉన్న వైద్య సేవలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీయూ టీబీ సూపర్‌వైజర్ నరేష్‌కుమార్, హెల్త్ ప్రొఫెషనల్ మధుబాబు, ఆశా కార్యకర్త పద్మలత తదితరులు పాల్గొన్నారు.



# టీఎన్‌జీవోస్ కాలనీలో మంచినీటి ఇబ్బందులు

**పర్యటించి తెలుసుకున్న మానవ సేవే మాధవ సేవా డైరెక్టర్ స్వప్న**

గండిపేట్(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో టీఎన్జీఎస్ కాలనీలో మంచినీటి సరఫరా సమయానికి అందకపోవడం వల్ల కాలనీవాసులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై మానవ సేవే మాధవ సేవా డైరెక్టర్ స్వప్న స్పందిస్తూ, కాలనీలో ప్రజలు నీటి కోసం తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారని, రోజువారీ పనులు చేయడానికి కూడా మంచినీరు దొరక్క అవస్థలు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో బోర్ వాటర్ అందుబాటులో లేకపోవడం, పూర్తిగా మంచినీటి సరఫరాపైనే ఆధారపడాల్సిన పరిస్థితిని పెంచిందన్నారు. అయితే, అనుకున్న సమయానికి నీరు రాకపోవడం వల్ల కాలనీవాసులు మానసిక, కష్టాలు పడుతున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే స్థానికులు ఈ సమస్యపై అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, ఎలాంటి సమాధానం రాకపోవడం దిగ్భ్రాంతికి గురిచేస్తుందని స్వప్న తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, కాలనీలో నెలలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించాలని మానవ సేవే మాధవ సేవా సంస్థ డిమాండ్ చేస్తోందన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి



**చౌటుప్పల్,మార్చి 28, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందిన ఘటన చౌటుప్పల్ మండలం, తూప్రాన్ పేట్ గేట్ వద్ద జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... యాదాద్రి జిల్లా, పోచంపల్లి మండలం, జలాల్‌పూర్ గ్రామానికి చెందిన గుండ్ల యాదయ్య (70), ఈనెల 27 గురువారం తన టీవీఎస్ ఎక్స్‌ఎల్ నంబర్ టి.స్ 30 9510 పై మంచాల మండలం లోయపల్లి గ్రామంలోని తన పెద్ద కుమార్తె ఇంటికి వెల్లి 28వ తేది శుక్రవారం ఉదయం 7 గంటలకు లోయపల్లి నుండి జలాల్‌పూర్ తిరిగి వస్తుండగా, తూప్రాన్ పేట్ గేట్ వద్ద హైదరాబాద్ వైపు జాతీయ రహదారి 65 పై ఉదయం సుమారు 8:30 గంటల ప్రాంతంలో విజయవాడ నుండి హైదరాబాద్ వైపు వెళుతున్న గుర్తు తెలియని వాహనం మృతుడు ప్రయాణిస్తున్న టీవీఎస్ ఎక్స్‌ఎల్ బైక్ ను వెనుక నుండి ఢీకొట్ట గా రోడ్డుపై పడి తల, ఛాతీ ఇతర శరీర భాగాలకు తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మరణించారని తెలిపారు. స్థానికులు ప్రమాదం గురించి సమాచారం ను మృతుడి అల్లుడు మోర సత్యనారాయణకు తెలపడంతో అతను మృతదేహాన్ని ప్రైవేట్ అంబులెన్స్ ద్వారా చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారని తెలిపారు. మృతుడి అల్లుడు మోర సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మన్మథ కుమార్ తెలిపారు.



# సూర్యాపేట జిల్లాలో దారుణం... మైనర్ బాలికపై అత్యాచార యత్నం... !

క్రైమ్ మిర్రర్, నల్గొండ బ్యూరో : సూర్యాపేట జిల్లాలో దారుణమైన సంఘటన చోటు చేసుకుంది. ఓ మైనర్ బాలికపై అత్యాచార యత్నం జరిగింది. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా ఆత్మకూరు ( ఎస్ ) మండలం పాత సూర్యాపేట గ్రామంలోని వెంగమాంబ బాలాజీ హాలో బ్రిక్స్ ఇటుక బట్టీ లో జరిగింది. ఇటుక బట్టీ లో పనిచేయడం కోసం బీహార్ రాష్ట్రం నుంచి వలస వచ్చిన ఓ కుటుంబానికి చెందిన మైనర్ బాలికకు చాక్లెట్లు ఇస్తానని ఆశచూపి బాలికను పట్టుకుని ఇటుక బట్టీ లోపలకు లాక్కెళ్లి అత్యాచార యత్నానికి పాల్పడబోయిన ఇటుక బట్టీ యజమాని వెంకటరమణ. బాలిక కేకలు వేయడంతో వెంకటరమణ పారిపోయాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఇటుక బట్టీ యజమాని వెంకటరమణ పై నిర్భయ, ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

# వక్ఫ్ బోర్డ్ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపిన ముస్లిం సోదరులు



**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 28 :** ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు పవిత్ర రంజాన్ మాసం జుమతుల్ విధా చివరి శుక్రవారం నాడు నమాజ్ అనంతరం హత్నూర జామియా మజీద్ లో పెద్ద ఎత్తున మైనారిటీ ముస్లిం సోదరులు తమ చేతికి నల్ల బ్యాడ్జీలు ధరించి వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం వెంటనే వక్ఫ్ సవరణ బిల్లు 2024 ను తక్షణమే ఉపసంహరించుకోని వక్ఫ్ ఆస్తులను కాపాడాలని కోరారు. ముస్లిం సమాజం ఎన్నటికీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ బిల్లును అంగీకరించదని వక్ఫ్ బిల్లును ఉపసంహరించే వరకు మా పోరాటం ఆగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో హత్నూర మజీద్ కమిటీ అధ్యక్షులు. అబ్దుల్ హాది నవాబ్ ఉపాధ్యక్షులు షారుల్లా,వ్మౌలానా ముఫ్తి అబ్దుల్ బారి, మౌలానా ఇంతియాజ్ అలీ, పాషా భాయ్, వాజిద్, అఫ్జల్.ల్, జహీర్, జావిద్,బి సద్దు, సలీం, ఖలీల్, వహీద్, వసీం, షన్ను, ఆసీఫ్, ఖదీర్, యూసుఫ్ బాబా, అబ్దుల్ ఖదీర్, మసూద్, రఫీ, ఎజాజ్, అజ్జు, ఇమ్రాన్, ఆఫ్రిద్, ఆరీఫ్, సిరాజ్, సాబేర్, గౌస్, సమీర్ మరియు మైనారిటీ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జైరామ్ జయంత్సోవాలకు హజరుకావాలని తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు ఆహ్వానం



గండిపేట్(క్రైం మిర్రర్): మహనీయుల జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించి ఆదర్శంగా నిలవాలని తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ అథధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం, ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, కోశాధికారి మంగళారం శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం గడ్డం ప్రసాద్‌ను కలిస ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలను నిర్వహించేందుకు తమవంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. తప్పకుండా కార్యక్రమంలో పాల్గొంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జయంతి ఉత్సవాల వ్యవస్థాపక అధ్యక్షులు పోయిల జీవన్‌దాస్, వ్రరి లలిత్‌తులసీరామ్, మాజీ అధ్యక్షులు గోల్కొండ రాజ్‌కుమార్, పంబాల రాజు, రగడంపల్లి శ్రావణ్, జాన్‌పాల్, గడ్డం సామెల్, అదిరాల రవి, జోగి శ్రీనివాస్, ఎడ్లకాడి చంద్రశేఖర్, అసునూరి బాబురావు, బర్ల సుమన్, వెంకటరమణ, కవ్వగూడెం జనార్ధన్, గౌతమ్, గుంటి రమేష్, నర్సింగ్‌రావు, పలుగుచెరువు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్ల సమావేశం

## సమయపాలన తప్పక పాటించాలి లేదంటే కఠిన చర్యలు ఎమ్మార్వో.

## ఎండలు దృష్టిలో ఉంచుకొని మంచినీటిని సౌకర్యం కల్పించాలి

**క్రైమ్ మిర్రర్ మద్దిరాల :** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో రేషన్ డీలర్ల సమావేశం జరిగినది మండల కేంద్రం మద్దిరాలలో శుక్రవారం మండల అధ్యక్షులు తాళ్లపెల్లి మల్లేష్ అధ్యక్షతన రేషన్ డీలర్ల సమావేశం తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించారు ఈ సందర్భంగా తహసిల్దార్ అమీన్ సింగ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ఏ రాష్ట్రం ఇవ్వనటువంటి సాహసోపేతమైన నిర్ణయం ఇన్నాళ్లు రేషన్ షాపుల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ చేసిన విషయం తెలిసినదే కానీ వాటిని తినలేని పరిస్థితుల్లో కోళ్ల దానాకు పశువుల దానాకు విక్రయించేవారు విషయం తెలుసుకున్న సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పాటైన రాష్ట్ర ప్రభుత్వం దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేద నిరుపేద మధ్యతరగతి కుటుంబాలు బహిరంగ మార్కెట్లో 1 %నెస్త్ర% సన్న బియ్యం కొనాలంటే 50 నుండి 60 రూపాయలు ఉన్నందున పేదలు సన్న బియ్యం తినలేని పరిస్థితి కనుక పేదలు మూడు పూటలా కడుపునిండా తినాలనే ఉద్దేశంతో రేషన్ షాపుల ద్వారా ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తుంది అని అన్నారు ఏప్రిల్ 1 నుండి పేదలకు ఒక పండగ ఈ పండుగలో మనమందరం భాగస్వాములమై రేషన్ షాపుల ముందు ముగ్గులతో మామిడి తోరణాలతో పండగ వాతావరణంలో సన్నబియ్యాన్ని ప్రారంభించి పంపిణీ చేయాలని తెలిపారు ఈ



కార్యక్రమంలో దుగ్యాల గా వెంకటేశ్వరరావు తీగల వెంకన్న పొన్నాల పద్మయ్య రాజేశ్వరరావు చెన్నోజులింగాచారి బాణాల ఇందిర సుమతి తాళ్లపెల్లిసురేష్ రాంపాక సత్తయ్య మీసాల పరశురాములు మాదారపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్‌లలో కమీషనర్ పర్యటన

గండిపేట్(క్రైం మిర్రర్): తెలంగాణ కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు వన్ డే వన్ థీమ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కమీషనర్ శరత్‌చంద్ర పర్యటించారు. బండ్లగూడ కార్పొరేషన్‌లోని 12వ డివిజన్‌లోని అప్పా జంక్షన్ ప్రధాన రహదారిలో, 13వ డివిజన్‌లోని పీరంచెరువు ప్రధాన రహదారిలో మిడియన్ అండ్ ఎవెన్యూ ప్లాంటేషన్‌కి వాటరింగ్, 11వ డివిజన్‌లోని దర్గాఖలీజ్ ఖాన్‌లో ప్లాంటేషన్ ఏరియా క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు మీర్జా టౌఫిక్, శాంసన్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మణికొండ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు శివకుమార్‌ముదిరాజ్ జన్మదిన వేడుకలు



**గండిపేట్(క్రైం మిర్రర్):** సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అ్యధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. బీఆర్ఎస్ యువ నాయకుడు శివకుమార్‌ముదిరాజ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం అన్నదానం, మంచినీటి బాటిల్స్ వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేయించి పూలమాలలు, బోకేలు, శాలువాలతో సత్కరించాఉ. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్, ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావు, సంగం శ్రీకాంత్ యాలాల కిరణ్, షేక్ ఆరీఫ్ మహ్మద్, రేఖ, సుమనళిని, హుస్సేన్, మల్లాపురం శ్రీనివాస్, చిలుకూరు బాలాజీ, తిరుపతి, గోపి సాగర్, శేఖర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


## నేడు బండ్లగూడ కార్పొరేషన్ కార్యాలయంలో బడ్జెట్‌పై ప్రత్యేక సమావేశం


బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ, రంగారెడ్డి జిల్లా
అంచనా బడ్జెట్ ఆర్థిక సంవత్సరం 2025 - 2026
మరియు
సవరించిన అంచనా బడ్జెట్ ఆర్థిక సంవత్సరం 2024-2025
బడ్జెట్ ప్రత్యేక సమావేశము
తేది: 29-03-2025, ఉదయం 11:00 గం॥లకు

**గండిపేట్(క్రైం మిర్రర్):** 2025%-%26 సంవత్సరానికి గాను బడ్జెట్ ప్రత్యేక సమావేశాన్ని శనివారం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కిస్మత్‌పూర్‌లోని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో శనివారం ఉదయం 11 గంటలకు కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఆర్థిక సంవత్సరం 2025%-%26 అంచనా బడ్జెట్ ప్రత్యేక సమావేశం ప్రత్యేక అధికారి పి.శ్రీధర్ అధ్యక్షతన జరుగుతుందన్నారు

## రాజేశ్వరి దశదినకర్మ కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్

**పెద్దపెల్లి జిల్లాక్రైమ్ మిర్రర్. బ్యూరోన్యూస్ :** కమాన్పూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడప కృష్ణమూర్తి సోదరి గడప రాజేశ్వరి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్ పరామర్శించారు. శుక్రవారం రోజున కుటుంబ సభ్యులు రాజేశ్వరి దశదినకర్మ కార్యక్రమాలు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని వారికి పుష్ప గుచ్చాలతో చిత్రపటానికి వేసిప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఆయన వెంట మాజీ కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు ఎస్సి సెల్ అధ్యక్షుడు కుక్క రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ కుమార్ పాడేపు రాజేశం మల్యాల మల్లేష్ బొంపల్లి మల్లేష్ దాసరి గట్టయ్య రఫిక్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయి-ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

### ఏప్రిల్ 7న జర్నలిస్టుల క్రికెట్ పోటీలు..

### రాజేంద్రనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ క్రికెట్ పోటీల లోగో ఆవిష్కరణ..



**గండిపేట్(క్రైం మిర్రర్):** విధి నిర్వహణలో ఎప్పుడూ బిజీగా ఉండే జర్నలిస్టులు సరదాగా ఆటగాళ్ల అవతారమెత్తాడం అభినందించదగ్గ విషయమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 7 న శివరాంపల్లిలోని విజయ ఆనంద్ క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలకు సంబంధించిన లోగోను ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ సమాజ సేవలో నిరంతరం తీవ్ర ఒత్తిడికి లోనయ్యే జర్నలిస్టులు క్రీడా పోటీలు నిర్వహించుకోవడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు స్నేహ సంబంధాలు పెంపొందుతాయన్నారు.పని ఒత్తిడి నుంచి కాస్త ఉపశమనం పొందేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. జర్నలిస్టులు ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా పోటీల్లో పాల్గొనాలని సూచించారు. జర్నలిస్టులు సమాజానికి రెండు కళ్లలాంటివారన్నారు.వారు బాగుంటే సమాజం మరింతగా బాగుటుందని ఆయన ఆకాంక్షించారు.ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాయామం లేక చాలామంది పనుల్లో బిజీ అవుతున్నారని, శారీరక శ్రమ కోసం తప్పనిసరిగా ఆటలు ఆడాలని చెప్పారు. జర్నలిస్టులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.నిత్యం జర్నలిస్టులు తమ ఉద్యోగ బాధ్యతల్లో నిమగ్నమై ఉన్న వారికి ఈ క్రీడా పోటీలు ఉత్సాహాన్ని,ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. క్రికెట్ పోటీలు పూర్తి స్థాయిలో విజయవంతం కావాలని కోరారు. క్రికెట్ పోటీలో పాల్గొనే జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ తరహా క్రికెట్ పోటీల వల్ల జర్నలిస్టులు అందరూ ఒకే వేదికపై కలుసుకోవడానికి అవకాశం కలుగుతుందని,ఐక్యతకు దోహదం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బచ్చు అంజయ్య గుప్తా,అప్పారెడ్డిగూడెం భీమయ్య, మేకల దామోదర్ రెడ్డి,ఎ.పి.చారి,బాలసుబ్రహ్మణ్యం, మెక్కొండ ప్రేమ్ రాజ్,వర్కాల చందు,బుడిగెళ్ళ బాబురావు, కొరని మహేష్, శివ చరణ్ గౌడ్, గద్దె యాదగిరి, శ్రీకాంత్, అనిల్, సందీప్ కపూర్, ప్రశాంత్ రెడ్డి, పవన్ భారతి, గౌస్, గోంగూర శ్రీనివాస్,పెండెం రవీందర్, వినోద్, కోట సాయి, సాయి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా షబ్-ఎ-ఖాదర్ వేడుకలు..!



**పెద్దపెల్లి జిల్లాక్రైమ్ మిర్రర్ బ్యూరో న్యూస్.మార్చి 28:** కమాన్ పూర్ మండలంలో షబ్-ఎ-ఖాదర్ వేడుకలు గురువారం రాత్రి ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. కమాన్ పూర్ తదితర ప్రాంతాల్లో షబ్ ఏ ఖాదర్ వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా మసీదుల్లో ముస్లిం సోదరులంతా రాత్రంతా జాగారం నిర్వహించారు. ఈ రాత్రిని పవిత్ర రాత్రి అని ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ దిగివచ్చిన రాత్రి. అలాగే ఆ మసీదుల్లో రాత్రంతా నమాజ్ చేసి జాగారాలు నిర్వహించారు. పలువురు యువకులు ఖురాన్ పటించారు. ఆయా మసీదుల్లోని మత గురువులు ఈ రాత్రి విశిష్టత గురించి వివరించారు. అలాగే కఠోర ప్రార్థనలు చేశారు. కురాన్ వచనాలు మొదట ప్రవక్త అవతరించిన రోజును వివరించారు. ఈ రాత్రి 1000 నెలల కంటే ఎక్కువ పవిత్రతను కలిగి ఉండటం జరుగుతుందని తెలిపారు. ఈ వేడుకల్లో రఫీ అహ్మద్ ఖాన్, షౌకత్ ఖాన్, ఇంతియాజ్, మథీ న్ ఖాన్, ఇజాజ్ ఖాన్, షేర్ ఖాన్, జలీల్, అజ్జు, యూసఫ్, అహ్మద్ ఖాన్, ఇమామ్ సెట్, షేక్ అలీ, తదితరులు పాల్గొన్నారు..అల్విదా శుక్రవారం భారీ ఎత్తున నమాజులు కమాన్ పూర్ మండలంలో అల్విదా శుక్రవారం ముస్లిం సోదరులు భారీ ఎత్తున నమాజ్ చేశారు. రంజాన్ నెల శుక్రవారంను అల్విదా శుక్రవారం అంటారు. కమాన్ పూర్ మండల కేంద్రంతో పాటు గుండారం రొంపి కుంట గ్రామాల్లోని మజీద్ ల లో ముస్లిం సోదరులు వెళ్లి అల్విదా శుక్రవారం గురించి మత గురువులు షోయబ్ ఆలం వివరించారు. ఈ వేడుకల్లో రఫీ అహ్మద్ ఖాన్, మాజీ ఉపసర్పంచ్ కలీం, షౌకత్ ఖాన్, వసీం ఖాన్, 108 హబీబ్, లల్లు, అఫ్సర్, తో పాటు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## భాజపా ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ దరఖాస్తుల స్వీకరణ

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి

### చౌటుప్పల్ పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్



**చౌటుప్పల్,మార్చి 28, క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలలో హామీల్లో భాగంగా ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో విఫలమైనదని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో లింగోజిగూడెం గ్రామం మూడవ వార్డులో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పెన్షన్ ను 2000 నుండి 4000 చేస్తామని ఇచ్చిన హామీ ఇంతవరకు కార్యరూపం దాల్చలేదన్నారు. అదేవిధంగా మహాలక్ష్మి పథకం కింద ప్రతి గృహిణికి 2500 ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చి మాట తప్పిందన్నారు. అందువలన ప్రజల పక్షాన బిజెపి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను మండల ఎమ్మార్వో ఆఫీసర్ కి, జిల్లా కలెక్టర్ కి ఇవ్వడం జరుగుతుందన్నారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ఈ కార్యక్రమం మునుముందు తెలంగాణలో ప్రతి ఒక్క అసెంబ్లీ నియోజకవర్గాలలో కొనసాగిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య, రూరల్ అధ్యక్షులు కైరంకొండ అశోక్ నేత, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, బత్తుల జంగయ్య గౌడ్, శాగ చంద్రశేఖర్ రెడ్డి, ఉడుగు యాదయ్య గౌడ్, కడారి ఐలయ్య యాదవ్, కట్ట కృష్ణ, బండారు మహేందర్ రెడ్డి, ఊదరి రంగయ్య, 26వ బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణ్, 27వ బూత్ అధ్యక్షులు ఇటికాల దామోదర్ రెడ్డి, బాతరాజు లింగస్వామి, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్యం

## రేవెల్లి లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

## టి పి సి సి నాయకులు బట్టు జగన్ యాదవ్



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారని, వారి సహాయ సహకారంతో రేవల్లి గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణంలో భాగంగా సిసి రోడ్డు మంజూరు చేశారని టీ పీ సీ సీ నాయకులు బట్టు జగన్ యాదవ్ అన్నారు. శుక్రవారం స్థానిక నాయకుల ఆధ్వర్యంలో సి సి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా బట్టు జగన్ యాదవ్ మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంగా కారణంగా వెనుకబడిన మునుగోడు నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రతి గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, నీటి కొరత లేకుండా బోర్లు వేయిస్తూ, నియోజక వర్గ మహిళల కోరిక మేరకు మద్యపాన నిషేధం చేస్తూ, పేదలకు సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా కంటి పరీక్షలు, కంటి ఆపరేషన్ లు వంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ అణునిత్యం నియోజక వర్గ అభివృద్ధికి తోడ్పడుతున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాజీ సర్పంచ్ లు నాయకులు కొన్రెడ్డి వెంకటయ్య, తుమ్మలపల్లి చంద్ర రెడ్డి, బట్టు శ్రీను యాదవ్ , సైదులు, ఏటెల్లి గిరి, కషి పాక మధు, కొండ్రెడ్డి లింగయ్య, కృష్ణయ్య, ముత్తయ్య తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇజ్రాయిల్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు దళిత పోరాటం ఆగదు

### ఇజ్రాయిల్ కుటుంబానికి 5 ఎకరాలభూమి,ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డైమండ్

### కందుకూరు చౌరస్తా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించిన మాదిగల జాగృతి సేవా సంఘం

### రాష్ట్ర అధ్యక్షులు అందుగుల సత్యనారాయణ మాదిగ




**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** ఇజ్రాయిల్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని మాదిగల జాగృతి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు అందుగుల సత్యనారాయణ అన్నారు. ఇజ్రాయిల్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ కందుకూరు చౌరస్తా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన మాదిగల జాగృతి సంఘం, ఈ సందర్భంగా మాట్లాడుతూ ..ఇటీవల హత్యకు గురైన ఇజ్రాయిల్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ న్యాయం చేసే వరకు మాదిగల న్యాయ పోరాటం ఆగదన్నారు.దళితులపై దాడులు జరుగుతున్న పట్టించుకునే నాధుడే లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా గొంతుక గద్దర్ ప్రశ్నించే గొంతుక ఉండి ఉంటే ఇలాంటి పరిణామాలకు అడ్డుకట్ట వేసేదని గుర్తు చేశారు.మాదిగలందరూ మూకుమ్మడిగా ఇజ్రాయిల్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఐక్యమత్యంగా పోరాటం చేస్తామని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వెంటనే కుటుంబానికి న్యాయం చేయాలని,లేనిపక్షంలో మహేశ్వరం నియోజకవర్గంలో తిరగకుండా అడ్డుకుంటామని మాదిగల జాగృతి సేవా సంఘం హెచ్చరించింది.



# ముస్లిం సోదరులకు పండ్లను పంపిణీ చేసిన భీష్మరాజ్ ఫౌండేషన్

### నారాయణపేట పట్టణంలోని 15 మసీదుల్లో పండ్ల పంపిణీ

నారాయణపేట, క్రైమ్ మిర్రర్: పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసం ఉన్న ముస్లిం సోదరుల కోసం భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని 15 మసీదులలో శుక్రవారం వివిధ రకాల పండ్లను పంపిణీ చేశారు. భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఫౌండేషన్ సభ్యులు ఆయా మసీదుల ప్రతినిధులను, మసీదుల పెద్దలను కలిసి పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసాలు ఉంటే ముస్లిం సోదరులకు పండ్లను పంపిణీ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు పండుగలను కలిసిమెలిసి జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. ముస్లిం సోదరులకు ముందస్తుగా ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, హన్మంతు, శివరాజ్, ఎం.సంతోష్, రుద్రారెడ్డి, నర్సింహ నాయుడు, చామకూర నగేష్, బసుదే అశోక్, ముస్లిం సోదరులు, మసీదుల నిర్వాహకులు పాల్గొన్నారు.




# కమాన్పూర్.మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్.గుర్రం లక్ష్మణులుకు సన్మానం

పెద్దపల్లి జిల్లాక్రైమ్ మిర్రర్ బ్యూరోన్యూస్ మార్చ్ 28: బిట్ బిట్ అకాడమీ వారు ఉగాది పురస్కారాలు 2024 రత్న అవార్డు గుర్రం లక్ష్మీ మల్ల గారికి ఇచ్చి సన్మానించిన సందర్భంగా కమాన్పూర్ మండలం మాజీ పిఎసిఎస్ చైర్మన్ సుతారి రాజేందర్ గుంపుల భాస్కర్ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ అనిల్ గౌడ్, నీలం శ్రీనివాస్, ఎలబోయినరామ్మూర్తి, కోట రాజ్ కుమార్ ఉన్నారు

# శివాలయములో శివ పార్వతుల మాస కళ్యాణోత్సవం

మునుగోడు క్రైమ్ మిర్రర్: మునుగోడు మండల కేంద్రంలోని ప్రాచీన శివ రామాలయంలో మాస శివరాత్రి పురస్కరించుకొని శివ పార్వతుల కళ్యాణం నిర్వహించారు..గ్రామ పంచాయతీ మాజి కో ఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..అర్చకులు మహేష్,శ్రీకాంత్,శ్రావణ్, గ్రామస్థులు పాల్గొన్నారు.




# హన్మకొండలో టాటూగ్యాంగ్ హల్‌చల్

### భారీ దోపిడీకి పక్కా స్కెచ్.. ఓ ఇంట్లో భారీ దోపిడీ

### సీసీ కెమెరాల ఆధారంగా పోలీసుల దర్యాప్తు

### అంతర్రాష్ట్ర ముఠా పనేనని అనుమానాలు



వరంగల్: వరంగల్‌లో "టాటూ గ్యాంగ్".. భారీ దోపిడీలకు పక్కా ప్లాన్‌తో రంగంలోకి దిగిన ఈ ముఠా టార్గెట్ చేసింది.. విశాలంగా ఉంటే ధనవంతుల ఇళ్లను టార్గెట్ చేసి లూటీలకు బరితెగిస్తోంది.. తాజాగా హనుమకొండ పరిధిలోని ఓ ఇంట్లో భారీదోపిడీకి ప్రయత్నం చేశారు.. అదృష్టవశాత్తు ఆ ఇంట్లో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు..

సీసీ కెమెరా ఫుటేజ్ చూసి షేక్ అయిన పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు.. హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యారణ్యపురిలో జరిగిన రాబరీ నగరమంతా ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది..సీసీ కెమెరా ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులు ఒక్కసారిగా షాక్ అయ్యారు.. ఈ దోపిడికి పాల్పడిన ముఠా మామూలు దొంగలు కాదని కరడుగట్టిన అంతర్రాష్ట్ర దొంగల ముఠా అని గుర్తించారు.. మొత్తం ఆరుగురు వ్యక్తులు ముసుగులు ధరించి దోపిడీలకు పాల్పడ్డారు.. వాళ్ళ ఒంటిపై ప్రతి ఒక్కరి ఎడమ చేతిపై పచ్చబొట్టు, చేతిలో మారణాయుధాలు కలిగి ఉండడం చూసి ఇదేదో డిఫరెంట్ డేంజర్ గ్యాంగ్‌గా భావిస్తున్నారు. విద్యారణ్యపురిలో దోపిడీకి పాల్పడిన ఈ ముఠా ఆ ఇంటి కిటికీ గ్రిల్స్ ధ్వంసంచేసి ఇంట్లోకి ప్రవేశించారు.. విలువైన వస్తువులు దొంగిలించారు.. సీసీ కెమెరాల్లో వాళ్ల దోపిడి దృశ్యాలు అంతా రికార్డయ్యాయి. అర్ధరాత్రి దోపిడికి పాల్పడిన ముఠా రెండున్నర గంటలపాటు ఆ ఇంట్లోనే గడిపినట్టుగా సీసీ కెమెరా ఫుటేజ్‌లో లభ్యమైన ఆధారాలను బట్టి పోలీసులు గుర్తించారు.. ఈ ముఠా ఇంట్లోకి ప్రవేశించిన సమయంలో ఆ ఇంట్లోని వారు గాఢ నిద్రలో ఉన్నారు. ఎవరు నిద్రలేచి ప్రతిఘటించకపోవడంతో అంతా ప్రాణాలతో బయటపడ్డారు.. లేకపోతే ఊహించిన విధంగా ప్రాణనష్టం జరిగి ఉండేదని పోలీసులు పేర్కొంటున్నారు. ఈ దోపిడీ ఘటన జరిగి 24 గంటల వ్యవధిలో వాళ్ళు ఇంకా సిటీ దాటి వెళ్ళలేదని పోలీసు నిఘా వర్గాలు, టీమ్స్ గుర్తించాయి.. ఆరు ప్రత్యేక బృందాలతో పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.. ఈ ముఠా వరంగల్ సిటీ పరిసర ప్రాంతాల్లోనే ఎక్కడో తలదాచుకున్నారని.. కచ్చితంగా ఏదో ఒక దారుణానికి పాల్పడతారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఎలాంటి ఘటనలు జరగకుండా ముందుగా అప్రమత్తమైన పోలీసులు.. నగర పరిసరాలన్నీ జల్లెడ పడుతున్నారు.. టాటూ దొంగల గురించి ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు.. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.. ఈ దొంగల గురించి ఏమైనా సమాచారం ఉంటే.. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు.

# యువకుడిని నరకిచంపిన యువతి తండ్రి

### ప్రేమ వ్యవహారంతోనే ఘటన

పెద్దపల్లి: పుట్టిన రోజే ఓ యువకుడిని యువతి తండ్రి గొడ్డలిలో అత్యంత దారుణంగా హత్య చేసిన సంఘటన జిల్లాలో కలకలం సృష్టించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామానికి చెందిన పూరేళ్ల సాయికుమార్ గౌడ్ (17) వేరే సామాజిక వర్గానికి చెందిన యువతి ప్రేమిస్తున్నాడు. ఈ క్రమంలో సాయి తన పుట్టినరోజు వేడుకలు చేసుకుంటుండగా అక్కడకు వచ్చిన యువతి తండ్రి సాయిపై గొడ్డలితో వేటు వేశాడు. మొదట సాయి మెడపై అమ్మాయి తండ్రి వేటు వేయగా.. తీవ్రంగా గాయపడిన యువకుడు అక్కడిని నుంచి ప్రాణాలను కాపాడుకునేందుకు పరిగెత్తాడు. అయినప్పటికీ అతడిని వదలలేదు. సాయి కుమార్‌ను కాపాడటానికి స్నేహితులు కూడా వెనకే పరిగెత్తారు. కానీ బొడ్రాయి దగ్గర మళ్లీ వరుసగా సాయిపై గొడ్డలి పోట్లు పడ్డాయి. దీంతో యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు,
నియోజకవర్గం, మండలాలవారీగా
అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది
నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188

# జొకోవిచ్ అరుదైన రికార్డు

**ఏటీపీ మాస్టర్స్-1000 టోర్నీ సెమీస్ చేరిన పెద్ద వయస్కుడిగా నొవాక్**

**క్వార్టర్ ఫైనల్లో కొర్డాపై అలవోక విజయం**

ఫ్లోరిడా: సెర్బియా టెన్నిస్ స్టార్ నొవాక్ జొకోవిచ్ అరుదైన రికార్డు ఖాతాలో వేసుకున్నాడు. మయామి ఓపెన్ ఏటీపీ%-%1000 మాస్టర్స్ టోర్నీలో సెమీఫైనల్‌కు చేరాడు. తద్వారా ఏటీపీ మాస్టర్స్%-%1000 టోర్నీ సెమీఫైనల్‌కు చేరిన పెద్ద వయస్కుడిగా నిలిచాడు. గతంలో ఈ రికార్డు రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) పేరిట ఉంది. 37 ఏళ్ల జొకోవిచ్ శుక్రవారం పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో 6%-3, 7-%6 (7/4)తో సెబాస్టియన్ కొర్డా (అమెరికా)పై విజయం సాధించాడు. 1 గంట 24 నిమిషాల పాటు సాగిన పోరులో నాలుగో సీడ్ జొకోవిచ్ 11 ఏస్‌లు కొట్టగా... కోర్డా ఏడు ఏస్‌లకు పరిమితమయ్యాడు. సెర్బియా వీరుడు రెండు బ్రేక్ పాయింట్లు కాచుకోవడంతో పాటు ఒక దశలో వరుసగా 12 పాయింట్లు సాధించి ఆధిక్యం కనబర్చాడు. ఇప్పటికే ఆరుసార్లు మయామి ఓపెన్ టైటిల్ చేజిక్కించుకున్న జొకోవిచ్ ఏడోసారి చాంపియన్‌గా నిలిచేందుకు రెండడుగుల దూరంలో ఉన్నాడు.





# మనీషాకు స్వర్ణం

అమ్మాన్ : ఏషియన్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో భారత్‌కు తొలి స్వర్ణం దక్కింది. మహిళల 62 కిలోల విభాగంలో మనీషా భన్వాలా.. 8-7తో కిమ్ ఓక్జు (ఉత్తర కొరియా)ను ఓడించి పసిడి కైవసం చేసుకుంది. అంతిమ్ పంగాల్.. మహిళల 53 కిలోల విభాగంలో కాంస్యం సొంతం చేసుకుంది.

## గురిందర్‌వీర్ @10.20 సెకన్లు

**100 మీటర్ల రేసులో జాతీయ రికార్డు**




బెంగళూరు : ఇండియన్ అథ్లెటిక్స్ గ్రాండ్‌ప్రి టోర్నీలో పంజాబ్ యువ అథ్లెట్ గురిందర్‌వీర్‌సింగ్ సరికొత్త జాతీయ రికార్డు నెలకొల్పాడు. శుక్రవారం ఉత్కంఠగా సాగిన పురుషుల 100మీటర్ల రేసును గురిందర్‌వీర్‌సింగ్ 10.20 సెకన్లలో పూర్తి చేసి పసిడి పతకంతో మెరిశాడు. మణికంఠ హొబ్లిధార్ నిరుడు నెలకొల్పిన 10.23 సెకన్ల రికార్డును తాజాగా ఈ పంజాబ్ యువ అథ్లెట్ తిరగరాశాడు. దీనికి తోడు 2021లో తన పేరిటే ఉన్న 10.27సెకన్ల రికార్డును సింగ్ సవరించాడు. చివరి దాకా ఆసక్తికరంగా సాగిన రేసులో గురిందర్ అగ్రస్థానంలో నిలువగా, మణికంఠ(10.22సె), అమ్లాన్ బోర్గోహైన్(10.43సె) రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. భారత 100మీటర్స్ టాప్ రేసర్‌గా కొనసాగుతున్న అనిమేశ్ కుజుర్ ఈ పోటీలో పాల్గొనలేకపోయాడు.

# బెంగ తీరింది..

## 17 ఏండ్ల తర్వాత చెపాక్‌లో బెంగళూరుకు తొలి విజయం

## ఛేదనలో తేలిపోయిన చెన్నై

**చెన్నైని చెన్నైలో ఓడించాలని 17 ఏండ్లుగా సుదీర్ఘ పోరాటం చేస్తున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కల ఎట్టకేలకు నెరవేరింది. ఐపీఎల్ మొదటి (2008) సీజన్ తర్వాత బెంగళూరు.. చెన్నై సూపర్ కింగ్స్‌ను చిదంబరం స్టేడియంలో తొలిసారి మట్టికరిపించింది. శుక్రవారం చెపాక్ వేదికగా చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో మొదట బ్యాట్‌తో ఆ తర్వాత బంతితో సమిష్టిగా రాణించిన ఆర్‌సీబీ.. ఈ సీజన్‌లో రెండో విజయాన్ని నమోదుచేసింది.**




చెన్నై: ఐపీఎల్-18ను గెలుపుతో ఆరంభించిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) రెండో మ్యాచ్‌లోనూ అదరగొట్టింది. శుక్రవారం చెన్నైలోని చిదంబరం స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే)తో జరిగిన మ్యాచ్‌లో బెంగళూరు.. 50 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఆర్‌సీబీ.. 20 ఓవర్లలో 196/7 పరుగుల భారీ స్కోరు చేసింది. రజత్ పాటిదార్ (32 బంతుల్లో 51, 4 ఫోర్లు, 3 సిక్సర్లు) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో చెలరేగగా ఫిల్ సాల్ట్ (16 బంతుల్లో 32, 5 ఫోర్లు, 1 సిక్స్) మెరుపులు మెరిపించాడు. భారీ ఛేదనలో చెన్నై.. బ్యాటింగ్ వైఫల్యంతో 20 ఓవర్లలో 146/8కే పరిమితమైంది. రచిన్ రవీంద్ర (41) ఒక్కడే ఫర్వాలేదనిపించాడు. రజత్‌కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

**సమిష్టిగా బాదారు..**

మొదట బ్యాటింగ్ చేసిన బెంగళూరుకు ఓపెనర్లు సాల్ట్, కోహ్లీ (30 బంతుల్లో 31, 2 ఫోర్లు, 1 సిక్స్) మెరుగైన ఆరంభమే అందించారు. సాల్ట్.. ఖలీల్ తొలి ఓవర్లోనే బ్యాక్ టు బ్యాక్ బౌండరీలతో ఖాతా తెరిచాడు. అశ్విన్ రెండో ఓవర్లో 6, 4, 4తో 16 పరుగులు పిండుకున్నాడు. అయితే ఐదో ఓవర్లో బౌలింగ్ మార్పుగా వచ్చిన నూర్.. చెన్నైకి తొలి బ్రేక్‌నిచ్చాడు. వికెట్ల వెనుక ధోనీ మరోమారు మాయ చేయడంతో సాల్ట్ స్టంపౌట్ అయ్యాడు. మూడో స్థానంలో వచ్చిన పడిక్కల్ (14 బంతుల్లో 27, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) ఉన్నంతసేపు మెరుపులు మెరిపించాడు. అయితే అశ్విన్ 8వ ఓవర్లో వేసిన ఆఫ్ బ్రేక్ బంతిని ఎక్స్‌ట్రా కవర్స్ మీదుగా ఆడబోయిన పడిక్కల్.. గైక్వాడ్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. రెండో స్పెల్‌లో బంతినందుకున్న నూర్.. 13వ ఓవర్లో రెండో బంతికి కోహ్లీని ఔట్ చేశాడు. పడిక్కల్ స్థానంలో వచ్చిన సారథి పాటిదార్ మరోసారి ఆర్‌సీబీ ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. సీఎస్‌కే ఫీల్డర్లు మూడు క్యాచ్‌లు నేలపాలు చేయడంతో బతికిపోయిన అతడు.. లివింగ్‌స్టన్ (10), జితేశ్ (12) విఫలమైనా అతడు బెంగళూరు స్కోరుబోర్డును ముందుకు నడిపించాడు. రజత్ ఔట్ అయినా ఆఖర్లో టిమ్ డేవిడ్.. కరన్ వేసిన చివరి ఓవర్లో హ్యాట్రిక్ సిక్సర్లు బాదాడు.

**సంక్షిప్త స్కోర్లు**

బెంగళూరు 20 ఓవర్లలో 196/7 (రజత్ 51, సాల్ట్ 32, నూర్ 3/36, పతిరాన 2/36)బీ
చెన్నై: 20 ఓవర్లలో 146/8 (రచిన్ 41, ధోనీ 30 నాటౌట్, హేజిల్‌వుడ్ 3/21, దయాల్ 2/18)

**చేతులెత్తేసిన చెన్నై..**

బెంగళూరు ఇన్నింగ్స్‌కు పూర్తి విరుద్ధంగా చెన్నై బ్యాటింగ్ సాగింది. హెజిల్‌వుడ్ రెండో ఓవర్లో రాహుల్ త్రిపాఠి (5)తో పాటు కెప్టెన్ రుతురాజ్‌ను డకౌట్ చేశాడు. భువీ వేసిన ఐదో ఓవర్లో హుడా (4).. జితేశ్ క్యాచ్‌తో పెవిలియన్ చేరాడు. పవర్ ప్లే ముగిసేసరికి చెన్నై స్కోరు 30/3. స్పిన్నర్ల రాకతో చెన్నై పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టైంది. క్రీజులో రచిన్, దూబే ఉన్నప్పటికీ 12 ఓవర్లకు ఆ జట్టు స్కోరు 75/4గానే ఉంది. ఇక 13వ ఓవర్లో యశ్ దయాల్.. తొలి బంతికి రచిన్‌ను, ఐదో బంతికి దూబేను క్లీన్‌బౌల్డ్ చేయడంతో చెన్నై ఆశలు ఆవిరయ్యాయి. ఆఖర్లో ధోనీ (15 బంతుల్లో 26 నాటౌట్, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) క్రీజులోకి వచ్చి మెరుపులు మెరిపించడమొక్కటే చెన్నై అభిమానులకు ఊరట!

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

# జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదుకు నో

## పిటిషన్ తిరస్కరించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** స్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం శుక్రవారంనాడు కొట్టివేసింది. ఈ వ్యహాహారంపై సుప్రీంకోర్టు త్రిసభ్య కమిటీ- విచారణ జరుపుతున్నందున ఈ దశలో ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశించలేమని స్పష్టం చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో అలహాబాద్ హైకోర్టుకు జస్టిస్ వర్మ బదిలీని కేంద్ర నోటిఫై చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. తన నివాసంలో పెద్ద ఎత్తున నోట్ల కట్టలు కనిపించిన ఆరోపణలు ఎదుర్కొంటున్న జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారంలో మరీ కీలక పరిణామం చోటు చేసుకుంది. దీనిపై ఒకవైపు సీజేఐ ఏర్పాటు చేసిన కమిటీ విచారణ జరుపుతుండగానే, అలహాబాద్ హైకోర్టుకు ఆయనను బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం శుక్రవారంనాడు నోటిఫై చేసింది. భారత రాజ్యాంగంలోని 222వ నిబంధనలోని క్లాజ్ వన్ ద్వారా రాష్ట్రపతి తనకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుని భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపులు జరిపి, ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అలాహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలనే సిఫారసు ఆమోదించారని ఆ ఉత్తర్వు తెలిపింది. జస్టిస్ వర్మ అలాహాబాద్ హైకోర్టులో బాధ్యతలు స్వీకరించాలని ఆదేశించినట్టు పేర్కొంది. జస్టిస్ వర్మపై ఆరోపణల దుమారం నేపథ్యంలో ఆయనను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల సిఫారసు చేసింది. అయితే ఈ నిర్ణయంతో అలబాహాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ విభేదించింది. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుతో సహా దేశంలోని ఏ కోర్టుకు బదిలీ చేయరాదని, ఆయనపై ఉన్న అభియోగాలపై పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలని, అభిశంసన చేపట్టాలని, ఆయన పాత కేసుల్లో తీర్పులను కూడా తిరగదోడాలని హైకోర్ట్ బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది.

# ఎసిబికి చిక్కిన అవినీతి చేపలు

## లక్ష లంచం తీసుకుంటుండగా పట్టివేత

**కాకినాడ,(క్రైమ్ మిర్రర్):** ఎసిబిఇ మరో భారీ అవినీతి చేప చిక్కింది. లక్ష రూపాయల లంచం తీసుకుంటూ కాకినాడ జిల్లా రిజిస్ట్రార్ ఆనందరావు, అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డిలు ఏసీబీ అధికారులకు చిక్కారు. రిజిస్ట్రేషన్ చేసేందుకు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. గ్యాస్ ఏజెన్సీ బదలాయింపు కోసం వెళితే లంచడం అడగడంతో అతను ఎసిబిని ఆశ్రయించారు. దీంతో ఎసిబి అధికారులు వలపన్ని అవనీతి చేపలను పట్టుకున్నారు. పక్కా సమాచారంతో అవినీతి నిరోధక శాఖ అధికారులు రిజిస్ట్రార్ కార్యాలయంలో దాడులు నిర్వహించి.. వీరిద్దరిని వలపన్ని పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. తునికి చెందిన ఆర్. రమేశ్‌బాబు తన భార్య పేరిట ఉన్న సమత గ్యాస్ ఏజెన్సీని కొన్ని కారణాల వల్ల తన పేరు మీదకు మార్చాలని జిల్లా రిజిస్ట్రార్‌ను ఆశ్రయించారు. అందుకు ఆయన రూ.లక్ష డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఆనందరావు నుంచి రూ. లక్ష, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి నుంచి రూ.25వేలు, అనధికారికంగా ఉన్న మరో రూ.80వేల నగదును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మధ్యవర్తిగా వ్యవహరించిన డాక్యుమెంట్ రైటర్ వెలుగుల జగదీశ్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసును దర్యాప్తు చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# ఇక టూవీలర్‌దారులకు రెండు హెల్మెట్లు

## బండి కొనేప్పుడే అంటగట్టే ఆలోచన

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** దేశంలో నిరంతరం రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు, వాహనదారుల ప్రాణాలను కాపాడేందుకు భారత ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తూనే ఉంది. ఈ క్రమంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు కొన్ని మార్పులను కూడా తీసుకొస్తోంది. కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కర్ కొత్త ఆలోచనతో ముందుకొచ్చారు. దీని ప్రకారం ఇకపై దేశంలో టూవీలర్లను ఖచ్చితంగా ఐఎస్ఐ సర్టిఫికేషన్ కలిగిన రెండు హెల్మెంట్లతో కలిపి విక్రయించాలని పేర్కొన్నారు. ఇదే అమలులోకి వస్తే ద్విచక్రవాహం కొనే వ్యక్తులకు బండి డెలివరీతో పాటు- రెండు హెల్మెట్లు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుందిజ కేంద్ర మంత్రి గడ్కరీ ఈ విషయాన్ని దిల్లీలో జరిగిన ఆటో సమ్మిట్ కార్యక్రమంలో మాట్లాడుతూ వెల్లడించారు. ఈ ప్రతిపాదనను దేశంలోని టూవీరల్స్ హెల్మెట్ తయారీదారుల అసోసియేషన్ స్వాగతించింది.రోడ్డు ప్రమాదాలను నివారించడానికి గడ్కరీ ఆదేశం కీలకమైనదిగా తెలుస్తోంది. దేశంలో చాలా కాలంగా ఎదుర్కొంటు-న్న రోడ్డు ప్రమాదాల్లో మరణాలను తగ్గించటానికి ఇది దోహదపడే చర్యగా ఆటో రంగంలోని నిపుణులు చెబుతున్నారు. ఇదే క్రమంలో ఐఎస్ఐ నాణ్యతా ప్రమాణాలు కలిగిన హెల్మెంట్లను వాహనదారులు ఉపయోగించేలా ఇది ప్రేరేపిస్తుందని హెల్మెట్ తయారీదారుల సంఘం అభిప్రాయపడింది.

# శనగరైతులకు కేంద్రం ఊరట

## దిగుమతులపై 10శాతం సుంకం విధింపు

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** దేశంలో ఈ ఏడాది దేశీ శనగ ఉత్పత్తి 11.5 మిలియన్ టన్నులకు చేరుకోవడంతో కేంద్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోంది. దేశంలోని రైతులకు మేలు జరిగేలా ఏప్రిల్ 1 నుంచి వచ్చే కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి శనగ దిగుమతులపై 10శాతం దిగుమతి సుంకాన్ని విధిస్తూ నిర్ణయం తీసుకుంది. గత సంవత్సరం పాటించిన సుంకం లేని విధానాన్ని రద్దు చేస్తూ కేంద్రం చర్యలు చేపట్టింది. బదులుగా ఏప్రిల్ 1 నుండి దేశీ శనగపై 10దిగుమతి సుంకాన్ని తిరిగి ప్రవేశపెట్టింది. దేశంలో ఈ ఏడాది చనగ ఉత్పత్తి 11.5 మిలియన్ టన్నులకు పెరుగుతుందని అంచనా వేస్తున్నందున ఈ చర్యలకు ఉపక్రమించాల్సి వచ్చిందని కేంద్రం చెబుతోంది. ఏప్రిల్ 1 నుండి అమలులోకి వచ్చేలా దేశీ శనగ పై ప్రభుత్వం 10శాతం దిగుమతి సుంకాన్ని విధించింది. గత సంవత్సరం మే నెలలో, దేశీయ లభ్యతను పెంచడానికి, ధరలను నియంత్రించడానికి ప్రభుత్వం సుంకం లేని శనగ దిగుమతిని అనుమతించింది. దిగుమతి సుంకం మినహాయింపు మార్చి 31, 2025 వరకు వర్తిస్తుంది. ఈ మార్పుకు సంబంధించి ఈ నెల 27న ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రభుత్వ డేటా ప్రకారం, చనగ ఉత్పత్తి 2024-25లో 11.5 మిలియన్ టన్నులుగా అంచనా వేశారు. అయితే, ఇది గతేడాది ఇది 11 మిలియన్ టన్నులు.

# వల్లభనేని వంశీకి భారీషాక్

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి మరోసారి భారీ షాక్ తగిలింది. గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి ఘటనలో ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో వంశీకి చుక్కెదురైంది. ఈ కేసులో వంశీ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను విజయవాడ ఎస్సీ ఎస్టీ కోర్టు డిస్మిస్ చేసింది. ఈ సందర్భంగా న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ప్రాసిక్యూషన్ తరపు వాదనలను తాము పరిగణనలోకి తీసుకోలేదని తెలిపింది. అలాగే సత్య వర్ధన్ కిడ్నాప్ కేసులో ఐఓకు, ప్రాసిక్యూషన్ జాయింట్ డైరెక్టర్ న్యాయస్థానం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. బెయిల్ పిటిషన్ వాదనల సందర్భంగా కోర్టును ధిక్కరించేలా వ్యవహరించారని ఎస్సీ ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం వెల్లడించింది.

# మయన్మార్‌ను వణికించిన భూకంపాలు



## థాయిలాండ్,చైనాలోనూ ప్రకంపనలు

## తీవ్రత కారణంగా పలు భవనాలు నేలమట్టం

**బ్యాంకాక్,(క్రైమ్ మిర్రర్):** మయన్మార్‌ను వరుస భూకంపాలు వణికించాయి. శుక్రవారం ఉదయం రిక్టరు స్కేలుపై 7.7, 6.4 తీవ్రతతో బలమైన ప్రకంపనలు నమోదయ్యాయి. సెంట్రల్ మయన్మార్ లోని మోనివా నగరానికి తూర్పున 50 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే గుర్తించింది. ఈ భూకంపం ధాటికి పలు భవనాలు ఊగిపోయాయి. పలుచోట్లు- ఎత్తయిన అంతస్తులు నేలకూలినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఈ భూ ప్రకంపనలతో మయన్మార్‌లోని మండలేలో గల ఐకానిక్ అవా వంతెన కుప్పకూలిపోయింది.ఇరావడీ నదిలోకి వంతెన కూలిపోయిన దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. మరోవైపు ఈ భూకంపం కారణంగా థాయ్‌లాండ్‌లో కూడా భూమి కంపించింది. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ లో 7.3 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదైనట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. అంతేకాకుండా చైనాలోనూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. చైనాలోని నైరుతి యునాన్ ప్రావిన్స్‌లో భూమి కంపించినట్లు బీజింగ్ భూకంపం సంస్థ తెలిపింది. ఈ ప్రకంపనలు రిక్టరు స్కేలుపై 7.9 తీవ్రతతో నమోదైనట్లు వెల్లడించింది. భూ ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. భూకంపం తీవ్రత భారీ స్థాయిలోనే ఉండటంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించే అవకాశం ఉంది. అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు. మయన్మార్‌లో 12 నిమిషాల వ్యవధిలో రెండుసార్లు భారీ భూంకంపాలు సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 7.7గా నమోదైంది. ఈ భూకంపం కారణంగా పొరుగున ఉన్న థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో రెండుసార్లు తీవ్ర ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ప్రకంపనల కారణంగా పలు భవనాలు ధ్వంసమైనట్లు తెలుస్తోంది. ప్రజలు భయాందోళనకు గురై ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. బ్యాంకాక్‌లో ప్రకంపనల తీవ్రత 6.4, 7.3గా నమోదైంది. సెంట్రల్ మయన్మార్ లోని మోనివా నగరానికి తూర్పున 50 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు- యూఎస్ జియోలాజికల్ సర్వే గుర్తించింది. పలు భవనాల్లో అలారమ్ మోగడంతో ప్రజలు బయటకు పరుగులు తీశారు. ప్రకంపనల ధాటికి అనేక భవనాలు ఊగిపోయాయి. అనేక భవంతులు నేలమట్టమయ్యాయి. ఓ భారీ భవంతి పైఅంతస్తులో ఉన్న స్విమ్మింగ్ పూల్‌లోని నీరు కిందకు పడిపోయిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనం పేకమేడలా కూలిన దృశ్యాలు బయటికొచ్చాయి. ప్రమాదం సమయంలో ఆ భవనంలో ఎవరైనా కార్మికులు ఉన్నారా? శిథిలాల కింద చిక్కుకుపోయారా? అన్న వివరాలు ఇంకా తెలియరాలేదు. అయితే, 43 మంది కార్మికులు చిక్కుకున్నట్లు పలు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. తాజా పరిస్థితుల నేపథ్యంలో థాయ్‌లాండ్‌లో ప్రధాని షినవత్ర అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. మరోవైపు, మయన్మార్‌లోనూ అనేక భవనాలు ధ్వంసమైనట్లు- తెలిసింది. పలు రహదారులపై చీలికలు ఏర్పడ్డాయి. అయితే.. భూకంపం కారణంగా ఆస్తి, ప్రాణనష్టం వివరాలు ఇంకా తెలియరాలేదు. ఈ భూకంప ప్రభావం ఆగ్నేయాసియా దేశాలపైనా కన్పించింది. భారత్‌లోని కోల్‌కతా, ఇంఫాల్, మేఘాలయలో స్వల్పంగా ప్రకంపనలు సంభవించాయి. దీంతో ప్రజలు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు. మేఘాలయ ఈస్ట్‌గారో హిల్స్‌లో 4 తీవ్రతతో ప్రకంపనలు చోటు-చేసుకున్నాయి. బంగ్లాదేశ్‌లోనూ 7.3 తీవ్రతతో భూమి కంపించినట్లు తెలుస్తోంది.

# పోలవరాన్ని 72శాతం పూర్తి చేసిన బాబు

## మిగతా 28శాతం పూర్తి చేయలేక పోయిన జగన్

## మండిపడ్డ మంత్రి నిమ్మల రామానాయుడు



**పాలకొల్లు,(క్రైమ్ మిర్రర్):** 2014-19 నందు పోలవరం ప్రాజెక్టును పట్టాలెక్కించి 72 శాతం చంద్రబాబు పూర్తి చేశారని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ఐదేళ్లపాటు ఏలిన జగన్ మిగా 28శాతం పూర్తి చేయకుండా నిధులు ఖర్చు చేశారని మండిపడ్డారు. శుక్రవారం మంత్రి పాలకొల్లులోని టిడిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. నాడు మధుకాన్ కాంట్రాక్టర్ను రద్దుచేసి రాజశేఖర్ రెడ్డి మొదటి విధ్వంసం చేస్తే.. 2019 నందు రివర్స్ టెండరింగ్ పేరు చెప్పి 17 నెలలు ఏజెన్సీ లేకుండా జగన్ రెండో విధ్వంసం చేశారని మంత్రి చెప్పారు. జగన్ పోలవరం గురించి మాట్లాడుతుంటే రావణాసురుడు రాముడు గురించి, రాక్షసులు యజ్ఞాలు యాగాలు గురించి మాట్లాడుతున్నట్టు- ఉందని మంత్రి చెప్పారు. భాక్రానంగల్, నాగార్జునసాగర్, శ్రీశైలం ఇలా అన్ని ప్రాజెక్టులకు డయాఫ్రమ్ వాల్ ఉంటు-ందని అంటే ఏ ప్రాజెక్టుకు డయాఫ్రమ్ వాల్ ఉంటు-ందో తెలియని వ్యక్తి పోలవరం గురించి మాట్లాడడమా అని ఎద్దేవా చేశారు. పోలవరం నాకు అర్థం కాలేదు, అందుచేత ఎవరికీ అర్థం కాదు పోలవరం ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేము అన్న ఇరిగేషన్ శాఖ మాజీ మంత్రికి పోలవరం గురించి మాట్లాడే నైతిక అర్హత ఉందా ..అని ప్రశ్నించారు. 2020 ఆగస్టు వరదలకు డయాఫ్రమ్ వాల్ పోతే, 2021 జూన్, డిసెంబర్, 2022 జూన్ అంటూ అంటే డయాఫ్రం వాల్ ఉందో లేదో తెలియకుండా నాటి సిఎం జగన్ అసెంబ్లీలో మాట్లాడాడని చెప్పారు. పోలవరం చరిత్రలో ఫేజ్-1, ఫేజ్-2 అంటూ 41.15 మరియు 45.72 మీటర్లకు తీసుకువచ్చింది జగన్ అన్నారు. పోలవరం కుడి, ఎడమ కాలువల నీటి సామర్థ్యం 17,500 క్యూసెక్కుల నుండి 9 వేలుకు, 6 అడుగుల వేలుకు తగ్గించి ఉత్తరాంధ్రకు, రాయలసీమకు ద్రోహం చేసిన వ్యక్తి జగన్ అన్నారు. 9 నెలలు కూటమిపాలన లో పోలవరం కు రూ. 5052 కోట్లు- అడ్వాన్స్ గా చంద్రబాబు సాధించారు అన్నారు. 829 కోట్లు- నిర్వాసితులు ఖాతాలో చంద్రబాబు జమ చేశారు అన్నారు. రూ.990 కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి అన్నారు. ఎగువ కాపర్ డ్యాం బలోపేతానికి బట్రస్ డ్యాం పనులు జరుగుతున్నాయి అన్నారు. జగన్ విధ్వంస ముఠా సైంధవుల్లా పోలవరం పురోగతికి అడ్డుపడుతూ అబద్ధాలు ప్రచారం చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారు అని మంత్రి నిమ్మల హెచ్చరించారు.ఏ ప్రాజెక్టుకు డయాఫ్రమ్ వాల్ ఉంటుందో తెలియని వ్యక్తి కూడా పోలవరం గురించి మాట్లాడటమా? పోలవరం ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేమన్న మాజీ మంత్రికి ఆ ప్రాజెక్టు గురించి మాట్లాడే నైతిక అర్హత ఉందా అన్నారు. 2020 ఆగస్టు వరదలకు డయాఫ్రమ్ వాల్ పోతే.. అసలు డయాఫ్రమ్ వాల్ ఉందో లేదో తెలియకుండా నాటి ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడారు. పోలవరం కుడి, ఎడమ కాలువల నీటి సామర్థ్యం తగ్గించి ఉత్తరాంధ్రకు, రాయలసీమకు ద్రోహం చేసిన వ్యక్తి జగన్. 9 నెలల కూటమి పాలనలో పోలవరానికి చంద్రబాబు రూ.5,052 కోట్లు- అడ్వాన్స్‌గా సాధించారు. రూ.829 కోట్లు నిర్వాసితుల ఖాతాల్లో జమ చేశారు. రూ.990 కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఎగువ కాఫర్ డ్యామ్ బలోపేతానికి బట్రస్ డ్యామ్ పనులు జరుగుతున్నాయి. జగన్ ముఠా సైంధవుల్లా పోలవరం పురోగతికి అడ్డుపడుతూ అబద్ధాలు ప్రచారం చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారని నిమ్మల మండిపడ్డారు.

# భావస్వేచ్ఛను గౌరవించాలి

## అది ప్రాథమిక హక్కు కిందకే వస్తుంది

## సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** కవిత్వం, నాటకం, స్టేజీ ప్రదర్శనలు, వ్యంగ్యం మరియు కళల ద్వారా భావాన్ని స్వేచ్ఛగా వ్యక్తీకరించే ప్రాథమిక హక్కుని గౌరవించాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. 'ఏ ఖూన్ కే ప్యాసె బాత్ సునో ' అనే కవితను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసినందుకు కాంగ్రెస్ ఎంపి ఇమ్రాన్ ప్రతాప్‌గర్హిపై గుజరాత్ పోలీసులు నమోదు చేసిన కేసును శుక్రవారం కొట్టివేసింది. వాక్‌స్వేచ్ఛ మరియు భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడటానికి కోర్టులు ముందంజలో ఉండాలని పేర్కొంది.ఉదారవాద, రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కులైన వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటనా స్వేచ్ఛ, ప్రతి విమర్శ లేదా అసమ్మతిని తమ అధికారం మరియు స్థానానికి ముప్పుగా భావించే అభద్రతా భావంతో బలహీనం చేయకూడదని జస్టిస్ ఎస్.ఓకా, జస్టిస్ ఉజ్వల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. వాక్ స్వాతంత్ర్యంపై సహేతుకమైన ఆంక్షలు సహేతుకంగానే ఉండాలని జస్టిస్ భుయాన్ వివరించారు. ఆంక్షలు హానికరం లేదా అణచివేతగా ఉండకూడదని, స్వేచ్ఛగా మాట్లాడే ప్రాథమిక హక్కుని ఆంక్షలు కప్పివేయలేవని జస్టిస్ భుయాన్ సూటిగా పేర్కొన్నారు. ఒక వ్యక్తి వాక్, భావ ప్రకటనా హక్కుని కాపాడటం , గౌరవించడం పోలీసుల, ప్రభుత్వాల భాద్యత అని ధర్మాసనం ఉద్ఘాటించింది. కవిత్వం, నాటకం, సినిమాలు, రంగస్థల ప్రదర్శనలు, వ్యంగ్యం, కళలు సహా సాహిత్యం జీవితాన్ని మరింత అర్థవంతం చేస్తుందని, వ్యక్తులు తమ అభిప్రాయాలను, ఆలోచనలను వ్యక్తీకరించే హక్కులను గౌరవించాలని జస్టిస్ ఓకా పునరుద్ఘాటించారు. ఆరోగ్యకరమైన ,నాగరిక సమాజంలో వాక్ స్వాతంత్ర్యం అంతర్భాగమని, మెజారిటీ- వ్యక్తులు అభిమానిస్తున్నారనే కారణంతో ఒక వ్యక్తి అభిప్రాయాలను అణచివేయలేమని కోర్టు వ్యాఖ్యానించింది. పోలీసులు కూడా భిన్నాభిప్రాయాలను కాపాడాలని, అవి కూడా ప్రజాస్వామ్య విధుల్లో ఒక భాగమని కోర్టు పేర్కొంది. ఆలోచనా స్వేచ్ఛ లేకుండా భావప్రకటన లేకుండా రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 హామీ ఇచ్చిన గౌరవప్రదమైన జీవితాన్ని గడపడం అసాధ్యం అని జస్టిస్ ఓకా పేర్కొన్నారు. పోలీసులు మరియు ప్రభుత్వం వాక్ స్వాతంత్యాన్ని కాపాడటంలో విఫలమైతే కోర్టులు తప్పకుండా జోక్యం చేసుకోవాలని, పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాయకుండా చూసుకోవడం కోర్టుల విధి అని పేర్కొన్నారు.కులం మతం ఆధారంగా వివిధ వర్గాల ప్రజల మధ్య శతృత్వాన్ని పెంచుతున్నారని ఆరోపిస్తూ గుజరాత్ పోలీసులు ప్రతాప్‌గర్హిపై కేసు నమోదు చేశారు. మార్చి 3 విచారణ సమయంలో ఈ కవిత అహింసను సూచిస్తుందని మహాత్మాగాంధీ స్వయంగా అనుసరించిన మార్గమని మార్చి 3న జరిగిన విచారణలో జస్టిస్ ఓకా పేర్కొన్న సంగతి తెలిసిందే.



# పుత్తడి ఏ 92,150
# చారిత్రక గరిష్ఠ స్థాయికి ధర

## రూ.1,100 పెరిగిన తులం విలువ

న్యూఢిల్లీ, మార్చి 28: బంగారం ధరలు భగభగమండుతున్నాయి. ఇప్పటికే సామాన్యుడికి అందని స్థాయికి చేరుకున్న పుత్తడి విలువ మరో చారిత్రక గరిష్ఠ స్థాయికి ఎగబాకింది. వరుసగా పెరుగుతూ వచ్చిన బంగారం ధర రూ.92 వేల మైలురాయిని అధిగమించింది. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ నెలకొనడంతోపాటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిగుమతులపై సుంకాలను పెంచుతూ తీసుకున్న నిర్ణయం మదుపరుల్లో ఆందోళనను పెంచింది. ఫలితంగా తమ పెట్టుబడులను ఈక్విటీ మార్కెట్ల నుంచి సురక్షితమైన బంగారం వైపు మళ్లించడంతో వీటి ధరలు రికార్డు స్థాయిలో ఎగబాకాయి. ఇదే క్రమంలో దేశ రాజధాని న్యూఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల ధర శుక్రవారం ఒకేరోజు రూ.1,100 ఎగబాకి రూ.92,150 పలికింది. ఈ విషయాన్ని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. గురువారం ఈ ధర రూ.91,050గా ఉన్నది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల ధర రూ.1,100 అధికమై చారిత్రక గరిష్ఠ స్థాయి రూ.91,700కి చేరుకున్నది. ఇటు హైదరాబాద్‌లోనూ గోల్డ్ ధరలు భారీగా పెరిగాయి. 24 క్యారెట్ పదిగ్రాముల బంగారం ధర రూ.1,140 ఎగబాకి రూ.90,980కి చేరుకోగా, 22 క్యారెట్ ధర రూ.1,050 అధికమై రూ.83,400 పలికింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బంగారం ధర రూ.23,730 లేదా 35 శాతం ఎగబాకింది. గతేడాది ఏప్రిల్ 1న తులం ధర రూ.68,420గా ఉన్నది.

**పుత్తడి బాటలోనే వెండి**

వెండి ధరలు భారీగా పెరిగాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో కిలో వెండి రూ.1,300 అందుకొని రూ. 1,03,000కి చేరుకున్నది. అంతర్జాతీయ దేశాల మధ్య వాణిజ్య యుద్ధ భయాలు నెలకొనడం, ఆర్థికాభివృద్ధికి సంబంధించిన చిక్కులు ఎదురుకావడం బంగారం ధరలు రివ్వున ఎగరడానికి ప్రధాన కారణాలని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ విశ్లేషకుడు సౌమిల్ గాంధీ తెలిపారు.



# భారత్ కోసం రెండు జపనీస్ బ్రాండ్ కార్లు





ఇండియన్ మార్కెట్లో అత్యంత ప్రజాదరణ పొందిన కంపెనీలలో ఒకటైన 'నిస్సాన్' మరో రెండు కార్లను లాంచ్ చేయడానికి సన్నద్ధమవుతోంది. ఇందులో ఒకటి 5 సీటర్, మరొకటి 7 సీటర్. వీటిని కంపెనీ 2026లో దేశీయ విఫణిలోకి ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. జపాన్‌లోని యోకోహామాలో ఇటీవల ముగిసిన గ్లోబల్ ప్రొడక్ట్ షోకేస్ ఈవెంట్‌లో నిస్సాన్ కంపెనీ భారతదేశం కోసం తీసుకురానున్న రెండు కొత్త ఉత్పత్తులను ప్రదర్శించింది. దీన్ని బట్టి చూస్తే.. ఇండియన్ మార్కెట్లో తన హవా కొనసాగించడానికి సంస్థ తయారవుతున్నట్లు తెలుస్తోంది. నిస్సాన్ కంపెనీ ఈ రెండు కార్లను భారతదేశంలో అధికారికంగా 2026లో ప్రారంభించనుంది. ఇవి రెండూ.. ఇప్పుడున్న బ్రాండ్ మోడల్స్ కంటే భిన్నంగా.. ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇచ్చే విధంగా ఉంటాయని తెలుస్తోంది. కాగా ఈ కార్లకు సంబంధించిన చాలా వివరాలు వెల్లడికావాల్సి ఉంది. అయితే వీటిని కంపెనీ ప్రత్యేకించి ఇండియన్ మార్కెట్ కోసం డిజైన్ చేస్తోంది, కాబట్టి ఇవి వాహన వినియోగదారులకు చాలా అనుకూలంగా ఉంటాయని తెలుస్తోంది. ప్రస్తుతం ఇండియన్ మార్కెట్లో నిస్సాన్ కేవలం ఒక కారును (మాగ్నైట్) మాత్రమే విక్రయిస్తోంది. ఇది ప్రారంభం నుంచి 1.70 లక్షల కంటే ఎక్కువ సేల్స్ పొందింది. దీని ధర రూ. 6.14 లక్షల నుంచి రూ. 11.92 లక్షల (ఎక్స్ షోరూమ్) మధ్య ఉంది. డిజైన్, ఫీచర్స్ అద్భుతంగా ఉన్నాయి. పనితీరు కూడా ఉత్తమంగా ఉంటుంది.

# కోడింగ్‌లో కృత్రిమమేధ ఏం చేస్తుందంటే..

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌లో విప్లవాత్మక మార్పులు తీసుకుస్తోంది. కోడింగ్ ప్రక్రియలో సృజనాత్మకతను, సామర్థ్యాన్ని సమకూరుస్తోంది. కోడింగ్‌లో ఏఐ నిర్వహిస్తున్న కొన్ని అంశాలను సాంకేతిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. కోడ్ జనరేషన్: గిట్‌హాబ్ లాంటి కోపిలాట్ కృత్రిమ మేధ ఆధారిత సాధనాలు నేచురల్ ల్యాంగ్వేజీ వివరణల ఆధారంగా కోడ్ స్నిప్పెట్లు, ఫంక్షన్లు, మాడ్యూల్స్‌ను తయారు చేస్తుంది. ఇది మాన్యువల్ కోడింగ్‌ను తగ్గించి సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌ను వేగవంతం చేస్తుంది. బగ్ డిటెక్షన్: ఏఐ అల్గారిథమ్స్ నమూనాలను విశ్లేషించడం ద్వారా కోడ్‌లో బగ్స్, సమస్యలను గుర్తిస్తున్నారు. ఈ టూల్స్ రియల్ టైమ్ ఫీడ్ బ్యాక్‌ను అందిస్తాయి. కోడ్ ఆప్టిమైజేషన్: ఏఐ ఇప్పటికే ఉన్న కోడ్‌ను విశ్లేషించగలదు. పనితీరు, రీడబిలిటీ, నిర్వహణను మెరుగుపరచడానికి ఆప్టిమైజేషన్‌లను సూచిస్తుంది. ఇది వనరులను సమర్థవంతంగా ఉపయోగించడానికి, మెరుగైన సాఫ్ట్‌వేర్‌ను రూపొందించడానికి సాయం చేస్తుంది.

**టెస్టింగ్:** టెస్ట్ కేసులను జనరేట్ చేయడం, ఎడ్జ్ కేసులను గుర్తించడం, పునరావృత టెస్టింగ్ పనులను ఆటోమేట్ చేయడం ద్వారా ఏఐ టెస్టింగ్ ప్రక్రియను క్రమబద్ధీకరిస్తుంది. కోడ్ రివ్యూ అసిస్టెన్స్: ఏఐ ఆధారిత కోడ్ రివ్యూ టూల్స్ పీర్ రివ్యూల సమయంలో కోడ్‌ను మెరుగుపరచడానికి, కోడింగ్ ప్రమాణాలు, ఉత్తమ పద్ధతులకు కట్టుబడి ఉండేలా చూడటానికి సూచనలను అందిస్తాయి.

డీబగ్గింగ్ సపోర్ట్: కోడింగ్‌లో సమస్యలకు మూలకారణాన్ని గుర్తించడం, సంభావ్య పరిష్కారాలను సూచించడం ద్వారా డీబగ్గింగ్ చేయడంలో ఏఐ టూల్స్ డెవలపర్లకు సహాయపడతాయి. ట్రబుల్ షూటింగ్ కోసం వెచ్చించే సమయాన్ని తగ్గిస్తాయి.

# టెలీ కాలింగ్ ఉద్యోగాల బూమింగ్

**2024లో 34 శాతం పెరిగిన అవకాశాలు**

**బిజినెస్ డెవలప్‌మెంట్ ఉద్యోగాలకూ డిమాండ్**

**జాబ్‌సైట్ వర్క్‌ఇండియా నివేదిక**



ముంబై: టెలీ కాలింగ్, బిజినెస్ డెవలప్‌మెంట్ తదితర ఆధునిక విక్రయ విభాగాల్లో గతేడాది 34 శాతం అధిక ఉపాధి అవకాశాలు లభించినట్టు జాబ్‌పోర్టల్ 'వర్క్ ఇండియా' నివేదిక వెల్లడించింది. సేల్స్ ఉద్యోగ మార్కెట్ భారత్‌లో మార్పును చూస్తున్నట్టు తెలిపింది. ఈ నివేదిక ప్రకారం.. 2023తో పోల్చితే ఈ విభాగంలో 2024లో జాబ్ పోస్టింగ్‌లు 17 శాతం పెరిగాయి. సంప్రదాయ మార్గాల కంటే కొత్త తరహా డిజిటల్ ఛానళ్లపైనే కంపెనీలు ఎక్కువగా దృష్టి సారిస్తున్నాయి. ఇలా ఆధునిక విక్రయ ఛానళ్లలో టెలీకాలింగ్, బిజినెస్ డెవలప్‌మెంట్‌లో గతేడాది ఉపాధి అవకాశాలు అంతకుముందు ఏడాదితో పోల్చితే గణనీయంగా (34 శాతం) పెరిగాయి. సంప్రదాయ సేల్స్ ఉద్యోగాలైన రిటైల్, ఫీల్డ్ సేల్స్ ఉద్యోగాలు మాత్రం అంతకుముందు ఏడాదితో పోల్చితే 2 శాతం తగ్గాయి. 2023, 2024 సంవత్సరాల్లో తన ప్లాట్‌ఫామ్‌పై నమోదైన 12.8 లక్షల జాబ్ పోస్టింగ్‌ల డేటా ఆధారంగా ఈ వివరాలను వర్క్‌ఇండియా విడుదల చేసింది. అన్నింటిలోకి టెలీకాలర్ ఉద్యోగాలకు బూమింగ్ వాతావరణం ఉన్నట్టు ఈ నివేదిక ఆధారంగా తెలుస్తోంది. ఎందుకంటే 2023లో టెలీకాలర్ ఉద్యోగాలకు ఎక్కువ పోస్టింగ్‌లు నమోదు కాగా, 2024లోనూ అదే వాతావరణం కొనసాగింది. 22 శాతం అధికంగా టెలీకాలర్ జాబ్ పోస్టింగ్‌లు వర్క్‌ఇండియాపై లిస్ట్ అయ్యాయి. బిజినెస్ డెవలప్‌మెంట్ జాబ్‌లకు ఏకంగా 80 శాతం అధిక పోస్టింగ్‌లు వచ్చాయి.

**మహిళలకు ప్రాధాన్యం..**

టెలీకాలర్ ఉద్యోగాల్లో మహిళల నియామకాలు గణనీయంగా పెరిగాయి. 2024లో టెలీకాలింగ్, బిజినెస్ డెవలప్‌మెంట్‌లో మహిళల నియామకం 2023తో పోల్చితే 80 శాతం పెరిగినట్టు ఈ నివేదిక వెల్లడించింది. సేల్స్‌లో మహిళలకు పెరుగుతున్న ప్రాతినిధ్యాన్ని సూచిస్తున్నట్టు తెలిపింది.

**సేల్స్‌లో మార్పులు..**

అమ్మకాల విషయంలో కంపెనీల్లో వస్తున్న మార్పును ఈ గణాంకాలు ప్రతిఫలిస్తున్నట్టు వర్క్‌ఇండియా నివేదిక తెలిపింది. అదే సమయంలో సంప్రదాయ సేల్స్ ఉద్యోగాలకు తగ్గడాన్ని ప్రస్తావించింది. టైర్, 3, 4 పట్టణాల మినహా మిగిలిన చోట సంప్రదాయ సేల్స్ ఉద్యోగాల పోస్టింగ్‌లు తగ్గినట్టు తెలిపింది.





# 5జీ విస్తరణపై నోకియా నివేదిక.. కీలకాంశాలు..

దేశంలో వివిధ టెలికాం సంస్థలు 5జీ నెట్‌వర్క్ పరిధిని విస్తరిస్తున్నాయి. ఇందుకోసం అవసరమయ్యే మౌలిక సదుపాయాలపై భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. ఇటీవల విడుదలైన 'నోకియా 2024 మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ ఇండెక్స్ రిపోర్ట్' దేశీయ 5జీ నెట్‌వర్క్ విస్తరణను విశ్లేషించింది. దేశవ్యాప్తంగా మెరుగవుతున్న టెలికాం కనెక్టివిటీని ఈ నివేదిక హైలైట్ చేసింది. అందులోకి కీలక అంశాలు కింది విధంగా ఉన్నాయి. 2024లోనే 5జీ డేటా ట్రాఫిక్ మూడు రెట్లు పెరగడం గమనార్హం. మెట్రోపాలిటన్ ప్రాంతాల్లో మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ వాడకంలో 5జీ నెట్‌వర్క్ ప్రస్తుతం 43% వాటాను కలిగి ఉంది. 2023 నుంచి ఈ వాటా దాదాపు రెట్టింపు అయింది. 2024లో ప్రతి వినియోగదారుడి సగటు నెలవారీ డేటా వినియోగం 27.5 జీబీకి చేరుకుంది. గత ఐదేళ్లలో 19.5% సమ్మిళిత వార్షిక వృద్ధి రేటు (సీఏజీఆర్) చొప్పున ఈ వినియోగం పెరిగింది. స్మార్ట్‌ఫోన్లు పెరగడం, మెరుగైన ఇంటర్నెట్ సేవలు, డిజిటల్ కంటెంట్ వ్యాప్తి ఈ పెరుగుదలకు కారణమవుతున్నాయి.

**నెట్‌వర్క్ వ్యవస్థ విస్తరణ**

దేశంలో 5జీ ఎకోసిస్టమ్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. అందుకు కావాల్సిన పరికరాలు, మౌలిక సదుపాయాలు రెట్టింపు అవుతున్నాయి. 2025 నాటికి దేశంలో దాదాపు 90% స్మార్ట్‌ఫోన్లు 5జీ సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని అంచనా. దేశంలో యాక్టివ్ 5జీ డివైజ్‌ల సంఖ్య 2024 నాటికి రెట్టింపై 271 మిలియన్లకు చేరుకుంది. తదుపరితరం వినియోగదారులు అధునాతన కనెక్టివిటీ కోసం సిద్ధంగా ఉంటారని ఇది నిర్ధారిస్తుంది.

హైస్పీడ్ ఇంటర్నెట్‌ను అందించడంలో ఫిక్స్‌డ్ వైర్‌లెస్ యాక్సెస్ (ఎఫ్‌డబ్ల్యూఏ) టెక్నాలజీకి పెరుగుతున్న ఆదరణను ఈ నివేదిక ఎత్తిచూపింది. 5జీ ఎఫ్‌డబ్ల్యూఏ వినియోగదారులు సగటు మొబైల్ వినియోగదారుల కంటే 12 రెట్లు ఎక్కువ డేటాను వినియోగించారు. ఇది వెనుకబడిన ప్రాంతాల్లో కనెక్టివిటీ సవాళ్లను పరిష్కరించే సామర్థ్యాన్ని నొక్కి చెబుతుంది. మొత్తం 5జీ డేటా ట్రాఫిక్ 2026 ప్రారంభం నాటికి ప్రస్తుత 4జీ ట్రాఫిక్‌ను మించిపోతుందని నివేదిక అంచనా వేసింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.